Email:prajamantalu@gmail.com
www.prajamantalu.com

సంపుటి : 4
సంచిక : 76
మంగళవారం
ఆగస్టు,29,2023

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

పేజీలు - 8 వెల-రూ 5:00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## 3 నెలల ముందే 70 సీట్లు ప్రకటన

హైదరాబాద్, 2024 ఎన్నికల్లో తెలంగాణలో అధికారమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ అడుగులు వేస్తోంది. కర్నాటక ఎన్నికల్లో వచ్చిన జోష్‌తో తెలంగాణలోనూ సత్తా చాటాలని చూస్తోంది. ఇందులో భాగంగానే తెలంగాణలోనూ కర్నాటక ప్లాన్ అమలు చేయాలని టీ.కాంగ్రెస్ నేతలు కసరత్తు ప్రారంభించారు. 3 నెలల ముందే 60శాతం సీట్లు ప్రకటించేలా ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఢిల్లీటూర్‌తో తెరపైకి కీలకాంశాలు వచ్చాయి. తెలంగాణపై ఫోకస్ పెం చాలని కోమటిరెడ్డి కాంగ్రెస్ పెద్దలను కోరినట్లు సమాచారం. ఇదిలాఉంటే 3 నెల ల్లో తెలంగాణ వ్యాప్తంగా 33 జిల్లాలు కవర్ అయ్యేలా ప్రియాంక టూర్ ప్లాన్ చేస్తు న్న విషయం తెలిసిందే.టీ కాంగ్రెస్ నేతల్లో ఉత్సాహం నింపేలా అగ్రనేతలు పర్యటనలు చేపడుతున్నారు.

# "హీట్" ఎక్కుతున్న "హుస్నాబాద్"షా"

### కాంగ్రెస్ కు కమ్యూనిస్టుల కాక - పొన్నం పొగ - భారాస "బాద్షా" సతీశ్ కుమార్

### భాజపా కా "బాద్షా" కౌన్ హే? - గతంలో కాంగ్రెస్ గెలిచే స్థానాన్ని పొత్తులతో పోగొట్టుకున్న వైనం

**(కాశిరెడ్డి ఆదిరెడ్డి ప్రజామంటలు ప్రతినిధి ప్రత్యేక కథనం)**



భీమదేవరపల్లి ఆగస్ట్ 28 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ రాజకీయం "హీట్" ఎక్కనుందా...అనే ఊహాగానాలు అవుననే వినపడుతున్నాయి. ఎందుకంటే ఓవైపు కమ్యూనిస్టుల కాక..... మరోవైపు పొన్నం పొగతో కార్యకర్తల్లో గందరగోళం నెలకొంది.

గత వైభవం

నియోజకవర్గాల పునర్విభజనకు ముందు హుస్నాబాద్ నియోజకవర్గం ఇందుర్తి నియోజకవర్గంగా ఉండేది. అప్పటి పరిస్థితుల దృష్ట్యా కమ్యూనిస్టులకు కంచుకోటగా ఉండేది.

ప్రస్తుత పరిస్థితి

2009 పునర్విభజన తర్వాత బెజ్జంకి మండలాన్ని మానకొండూరు నియోజకవర్గంలో కలుపుతూ, కోహెడ, హుస్నాబాద్, చిగురుమామిడి, భీమదేవరపల్లి, సైదాపూర్, ఎల్కతుర్తి మండలాలతో హుస్నాబాద్ నియోజకవర్గంగా ఏర్పాటు చేశారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో 2 లక్షల 34 వేల 538 వేల ఓటర్లు ఉన్నారు. ఇందులో ఒక లక్ష 11 వేల 107 మంది పురుష ఓటర్లు, ఒక లక్ష 12 వేల 627 మంది మహిళా ఓటర్లు 13 మంది ట్రాన్స్ జెండర్ల ఓట్లు కలిగి వుంది. (ప్రస్తుతం పై సంఖ్యలో హెచ్చుతగ్గులు ఉండొచ్చు).

2వ పేజీలో...



# ఎన్టీఆర్ స్మారక నాణెం విడుదల

**రాష్ట్రపతి ముర్ము చేతుల మీదుగా ఆవిష్కరణ హాజరైన ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు**

న్యూఢిల్లీ,ఆగస్ట్28 : ఉమ్మడి ఆంధ్రప్రదేశ సిఎం, దివంగత ఎన్టీఆర్ స్మారక నాణెళిన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విడుదల చేశారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఏపీ మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు, ఏపీ బీజేపీ చీఫ్, ఎన్టీఆర్ కుమార్తె పురందేశ్వరి, దగ్గుపాటి వెంకటేశ్వర్లు, నటుడు బాలకృష్ణ, నారా బ్రాహ్మణి , ఎన్టీఆర్ కుటుంబ అలాగే టీడీపీ ఎంపీలు కనకమేడల రవీంద్ర కుమార్, గల్లా జయదేవ్, కేశినేని నాని, రామ్మోహన్ నాయుడు, ఎంపీ రఘురామ కృష్ణరాజు, బీజేపీ ఎంపీ సీఎం రమేష్, మాజీ ఎంపీ సుజనా చౌదరి, కంభంపాటి రామ్మోహన్ రావు, నిర్మాత అశ్విని దత్, బీజేపీ జాతీయ కార్యదర్శి సత్యకుమార్ తదితరులు ఎన్టీఆర్ స్మారక నాణెం విడుదల కార్యక్రమానికి హాజరయ్యారు.ఎన్టీఆర్ పేరిట రూ.100 నాణెం విడుదల చేయాలన్న కేంద్ర ఆర్థిక శాఖ ప్రతిపాదించడం గొప్ప విషయం. పురంధేశ్వరి ఈ ప్రక్రియలో ముందు నుంచి అన్నీ దగ్గరుండి చూసుకున్నారు. తెలుగు సినిమా ద్వారా దేశ సంస్కృతిని చాటి చెప్పారు. రామాయణ, మహాభారతాల కు ఆయన నటనతో జీవం పోశారు. రాముడు, కృష్ణుడి చరిత్రని అందరికీ చాటి చెప్పారు. ఆయననే రాముడు అనుకునే స్థాయిలో నటించారు. ాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఎంతో కింది స్థాయి నుంచి వచ్చి ఈ స్థాయికి ఎదిగారు. అలాంటి వ్యక్తి ఎన్టీఆర్ స్మారక నాణెం విడుదల చేయడం చాలా సంతోషకరం. ఎన్టీఆర్ కేవలం కొంత మందికే హీరో కాదని, తరతరాలకు హీరో. శతజయంతి సందర్భంగా ఆయనను ఇలా స్మరించుకోడం

# దళితులను వంచించిన చరిత్ర కాంగ్రెస్‌దే

**కొత్తగా డిక్లరేషన్ అంటూ మభ్య పెట్టే యత్నం దళితులను మోసం చేయడం తప్ప మరోకటి కాదు కాంగ్రెస్ డిక్లరేషన్‌పై మండిపడ్డ కవిత**



కామారెడ్డి,ఆగస్ట్28: కాంగ్రెస్ పార్టీ దళితుల మీదఎక్కడా లేని ప్రేమ ఒలుకబోస్తుందని ఎమ్మెల్సీ కవిత ఎద్దేవా చేశారు. దశాబ్దాలుగా వా రిని అణిచివేతకు గురిచేసిన విషయం మరచిపోయినట్లుగా ఉందని అన్నారు. కామారెడ్డిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గంపగో వర్ధన్‌తో కలసి ఆమె విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ దళితులను మరోసారి మోసం చేసే ప్రయత్నం చేస్తున్నది. దేశాన్ని, రాష్ట్రాన్ని ఎక్కువ రోజులు పాలించిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిక్లరేషన్ పెట్టి దళితులకు ఏమో చేస్తామనడం భావ దారిద్య్రం తప్ప మరొకటి కాదని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న పనులని కాంగ్రెస్ పార్టీ కాపీ కొడుతోందని, కాంగ్రెస్ పార్టీ దళితులను మరోసారి మోసం చేసే ప్రయత్నం చేస్తుందని ఆమె ఆరోపించారు.

దేశాన్ని, రాష్ట్రాన్ని ఎక్కువ రోజులు పాలించిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిక్లరేషన్ పెట్టి దళితులకు ఏమో చేస్తామనడం భావ దారిద్య్రం తప్ప మరొకటి కాదని విమర్శించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే వచ్చిఎస్సీ డిక్లరేషన్ చే యడం అరణ్య పాట పాడినట్టు ఉందని, రాజకీయం కోసం తప్ప దళితుల కోసం చేసేదేమీ లేదని ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యానించారు. ఇన్ని రోజులు పాలించిన కాంగ్రెస్ పార్టీ దళితులకు ఏమి చేసిందని ప్రశ్నించారు. రైతుల కోసం బీజేపీ మీటింగ్ పెట్టడం ఆ సభకు, అమిత్ షా రావడం చూస్తుంటే హంతకుడే రైతులకు సంతాపం తెలిపినట్టుందని ఎమ్మెల్సీ కవిత వ్యంగ్యాస్త్రాలు సంధించారు. దళితుల కోసం పనిచేస్తున్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని, కర్ణాటకలో ఆర్థిక పరిస్థితిని కుంటి సాకుగా చెప్తూ ఉచిత పథకాలను ఎత్తి వేసిందని అన్నారు.

## వైకల్యం అనేది శరీరానికే మనసుకు కాదు : ఎమ్మెల్యే ముత్తిరెడ్డి

జనగామ : వైకల్యం అనేది శరీరానికే గానీ లక్ష్యానికి, మనసుకు కాదు అని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదిగిరిరెడ్డి అన్నారు. సోమవారం ప్రభుత్వ పాఠశాలలో చదివే దివ్యాంగులైన విద్యార్థులకు ఉపకరణాలను పంపిణీ చేసి మాట్లాడారు. గురుకుల పాఠశాలలు పెంచారు. ప్రభుత్వ బడుల్లో వసతులు, సౌకర్యాలు పెంచారు. సన్న బియ్యంతో భోజనం, రాగి జావ, నోట్ బుక్కులు ఉచితంగా అందజేస్తూ విద్యాభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు.


# డిక్లరేషన్ సభ కాదు... కాంగ్రెస్ ఫ్రస్టేషన్ సభ

**చేవెళ్ల సభపై ట్విట్టర్ ద్వారా కెటిఆర్ విమర్శలు**



హైదరాబాద్,ఆగస్ట్28: చేవెళ్ల ప్రజాగర్జన సభలో కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌ను ప్రకటించడంపై మంత్రి కేసీఆర్ విమర్శలు గుప్పించారు.అది డిక్లరేషన్ సభ కాదని..కాంగ్రెస్ ఫ్రస్టేషన్ సభ అంటూ వ్యాఖ్యలు చేశారు. స్వాతంత్రం వచ్చిన 75 ఏళ్ల తరువా త కూడా ఎస్సీల, ఎస్టీలు వెనకబడి ఉన్నారంటే అందుకు ప్రధాన దోషి కాంగ్రెస్ పార్టీ అంటూ విరుచుకుపడ్డారు. మంత్రి ట్వీట్టర్ వేదికగా స్పందిస్తూ...అది డిక్లరేషన్ సభ కాదు...అధికారం రానే రాదనే... కాంగ్రెస్ ఫ్రస్టేషన్ సభ అంటూ మండిపడ్డారు. కర్ణాటక లో కనీసం రేషన్..ఇవ్వలేని కాంగ్రెస్. తెలంగాణకొచ్చి డిక్లరేషన్.. ఇస్తే నమ్మేదెవరని అన్నారు. గాడ్సేనే గెలుస్తాడన్న

## ప్రజానాడి




# ఆర్టికల్ 370 రద్దును సవాల్ చేసిన లెక్చరర్‌పై వేటు..

## సస్పెన్షన్‌ను పరిశీలించాలన్న 'సుప్రీం'



న్యూఢిల్లీ : కశ్మీర్‌కు చెందిన లెక్చరర్ జహూర్ అహ్మద్ భట్‌పై విధించిన సస్పెన్షన్‌ను పరిశీలించాలని అటార్నీ జనరల్ ఆర్ వెంకటరమణి, సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సుప్రీంకోర్టు కోరింది. భట్ కేంద్రం తీసుకున్న నిర్ణయంపై సుప్రీంకోర్టులో కొనసాగుతున్న కేసు విషయంలో హాజరై వాదనలు వినిపించారు. దీంతో ఆయనను జమ్మూ కశ్మీర్ విద్యాశాఖ ఇటీవల సస్పెండ్ చేసింది. జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్, జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ సూర్యకాంత్ బెంచ్‌ను ఆశ్రయించారు. ఈ సందర్భంగా అహ్మద్ భట్ తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపించారు. సుప్రీంకోర్టులో విచారణకు ముందు రెండురోజులు సెలవు తీసుకున్నారని, తిరిగి వెళ్లగానే సస్పెండ్ అయ్యారని చెప్పగా.. అలా జరగాల్సింది కాదని ధర్మాసనం అభిప్రాయ పడింది. కోర్టు ముందు వాదనలు వినిపించే వ్యక్తిని ఎలా సస్పెండ్ చేస్తారని ప్రశ్నించింది. దీనికి స్పందించి ఏజీ వెంకటరమణి సమస్యను పరిశీలిస్తామని కోర్టుకు తెలిపారు.

# “హీట్” ఎక్కుతున్న “హుస్నాబాద్”షా”

(కాశిరెడ్డి ఆదిరెడ్డి ప్రజామంటలు ప్రతినిధి ప్రత్యేక కథనం)



మొదటిపేజీ తరువాయి...

పార్టీల ప్రభావం..

హుస్నాబాద్ (పూర్వ ఇందుర్తి ) నియోజకవర్గంలో 1957 నుండి 2018 వరకు జరిగిన ఎన్నికలలో మొదటిసారి పిడిఎఫ్ అభ్యర్థి చొక్కారావు విజయం సాధించగా, అనంతరం 1962,1967 కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బొప్పరాజు లక్ష్మీకాంతరావు విజయం సాధించారు. ఆ తర్వాత సీపీఐ పార్టీ తరపున బద్దం ఎల్లారెడ్డి 1972 లో విజయం సాధించారు. అప్పటి నుండి ఇందుర్తి నియోజకవర్గం కమ్యూనిస్టుల కంచుకోటగా మారింది. 1978 లో దేశిని చిన్న మల్లయ్య గౌడ్, 1983 లో మళ్ళీ బొప్పరాజు లక్ష్మీకాంతరావు, 1985 లో జరిగిన మధ్యంతర ఎన్నికలతో పాటు 1989, 1994 సీపీఐ నుండి దేశిని చిన్న మల్లయ్య గౌడ్ విజయ పరంపర కొనసాగింది. 1999 లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బొమ్మ వెంకటేశ్వర్లు, 2004 లో సీపీఐ నుండి చాడ వెంకట్ రెడ్డి, 2009 లో అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి గెలుపొందారు.

ప్రత్యేక రాష్ట్రంలో టీఆర్ఎస్ హవా

తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి 2014, 2019 ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థి వొడితెల సతీష్ కుమార్ హవా నడుస్తోంది.

2023 రాజకీయ ముఖచిత్రం

2023 సాధారణ ఎన్నికల్లో రాజకీయం రసవత్తరంగా మారనుంది. ఒకప్పుడు కమ్యునిస్టు, కాంగ్రెస్ ల కంచుకోటలో ప్రస్తుతం టీఆర్ఎస్ పాగ వేసింది. ఇపుడు బీజేపీ క్షేత్రస్థాయి నుండి బలపడటం, గత లోక్ సభ ఎన్నికలలో బండి సంజయ్ విజయం సాధించిన తర్వాత హుస్నాబాద్ నియోజకవర్గం హాట్ టాపిక్ గా మారిందని విశ్లేషకుల అభిప్రాయం.

బిఆర్ఎస్

సతీశ్ బాబుకు మూడోసారి టికెట్ కన్ఫర్మ్ చేసింది. అంతే కాకుండా సొంత పార్టీ నుండి ఎలాంటి అసమ్మతి లేకపోవడం ఆయనకు పెద్ద ప్లస్ పాయింట్.

విపక్షపార్టీల పరిస్థితి విషమం

బీజేపీ...

బీజేపీ నుండి నలుగురు అభ్యర్థులు ఎవరికి వారే టికెట్ తమదేనని ప్రచారం చేసుకుంటున్నారు. చాడ శ్రీనివాస్ రెడ్డి, జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి, బొమ్మ శ్రీరాంచక్రవర్తి, కర్ణకంటి మంజులరెడ్డి టికెట్ రేసులో ఉన్నారు.

కాంగ్రెస్...

కాంగ్రెస్ నుండి అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి ఒక్కడికే టికెట్ కన్ఫర్మ్ అనే ఉద్దేశంతో నియోజకవర్గం మొత్తం రాహుల్ గాంధీ స్ఫూర్తితో గడపగడపకు కాంగ్రెస్.... ఇంటికి ప్రవీణ్ అన్న పేరుతో పాదయాత్ర కొనసాగిస్తున్నారు.

పొన్నం పొగ

అంతా సవ్యంగా జరుగుతుందన్న సమయంలో బీసీ కార్డు మంత్రంతో మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ తాను హుస్నాబాద్ నియోజకవర్గం నుండి అసెంబ్లీ బరిలోకి దిగుతానని ప్రకటించి, టికెట్ కొరకు అధిష్టానానికి అప్లై చేశారు.

కమ్యూనిస్టుల కాక

బారాస చేతిలో భంగపడి పొత్తులు వికటించిన వేళ కమ్యూనిస్టులు కాంగ్రెస్ ను కాకా పడుతున్నారు. ఒకవేళ కాంగ్రెస్, కమ్యూనిస్టులు కలిస్తే హుస్నాబాద్ టికెట్ కమ్యునిస్టులకే దక్కుతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

సిపిఐ....

భారాస చేతిలో భంగపడి, కాంగ్రెస్ తో మంతనాలు జరుగుతున్న వేళ విఫలం అయితే సొంతంగా పోటీ చేస్తామని ఏ అంటుంది సిపిఐ అంటుంది. ఇప్పటికే చాడ వెంకటరెడ్డి గడపగడపకు సిపిఐ పేరుతో నియోజకవర్గంలో పర్యటించారు.

కోసం మెరుపు : ప్రభుత్వ వ్యతిరేక ఓటు ఏ వైపు వెళుతుందో తెలియని పరిస్థితి హుస్నాబాద్ నియోజకవర్గంలో నెలకొంది.

# ఉపాధి పనులకు కూలీలు దూరం



నారాయణపేట:ఉపాధి పనులకు వేలాది మంది కూలీలు దూరంగా ఉంటున్నారు. కూలీ జాబ్‌కార్డులు, బ్యాంకు ఖాతాలు, ఆధార్‌తో అనుసంధానం పూర్తిస్థాయిలో కాకపోవడమే ఇందుకు ప్రధాన కారణంగా అధికారులు పేర్కొంటున్నారు. ఉపాధిహామీ పనుల చెల్లింపునకు కేంద్ర ప్రభుత్వం జాబ్‌కార్డులు, బ్యాంకు ఖాతాలు, ఆధార్ అనుసంధానాన్ని తప్పనిసరి చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జనవరి నెలాఖరులోగా పూర్తిచేయాలని గడువు విధించింది. కానీ ఇప్పటికీ పూర్తికాలేదు. కూలీల పూర్తి సమాచారం ఎన్‌ఐసీలో నమోదు చేయడం ఆలస్యమవు తోంది. ఆధార్ అనుసంధానం పూర్తికాని ఉపాధి కూలీలు పనులకు వచ్చినా వేతనం పొందలేని పరిస్థితి నెలకొంది. ఉపాధిహామీ కింద ఒక్కో గ్రామంలో కనీసం 100 మందికి పని కల్పించాలని రాష్ట్ర ఉన్నతాధికారులు జిల్లా అధికారులను ఆదేశించారు. ఖాతాల ఆధార్ అనుసంధానం పూర్తిస్థాయిలో కాకపోవటం, వేతనం అంతంత మాత్రంగానే వస్తుండటంతో ఒక్కో గ్రామంలో కనీసం 100 మందికి పని కల్పించాలన్న లక్ష్యం కూడా నెరవేరటం లేదు. 25 మంది నుంచి 43 మంది కూలీలే పనులకు వస్తున్నారు. అనుసంధానంపై ముందుగా సమాచారం ఇవ్వకపోవటం, కూలీల ఖాతాలు, ఆధార్, గతంలో పొందిన జాబ్‌కార్డుల సమాచారం సేకరించి తప్పులను సరిదిద్ది ఆన్‌లైన్‌లో నమోద చేయటంలో సమస్యలు తలెత్తినట్లు ఉపాధి హామీ అధికారులు చెబుతున్నారు. చాలా మంది కూలీల వివరాలు పొంతన లేకుండా ఉన్నాయి. ఇదివరకు పనిచేసిన మహిళా కూలీ పెళ్లి జరిగి మరో గ్రామానికి వెళ్లిపోవడం, అక్కడి చిరునామాతో ఆధార్ అప్‌డేట్ చేసుకోవటం,. ఇంటిపేరు మారడంతో గందరగోళం నెలకొంది. అప్‌డేట్ అయిన ఆధార్ కాకుండా పాత ఆధార్ ఇవ్వడంతో సర్వర్‌లో ఆ వివరాలు కనిపించటం లేదని అధికారులు వాపోతున్నారు. జాబ్‌కార్డు, ఆధార్‌లో పేర్లు ఒకేలా ఉంటేనే ఎన్‌ఐసీ(నేషనల్ ఇన్‌ఫర్‌మేటిక్ సెంటర్)లో నమోదు చేసేందుకు వీలు ఉంటుందన్నారు. జాబ్‌కార్డులకు ఆధార్ కార్డు మాత్రమే లింక్ చేస్తున్నామని, కానీ వేతనం డబ్బులు పొందాలంటే ఖాతాను ఐకేవైసీ చేసుకోవాలని సూచిస్తున్నారు. మస్టర్‌లో ఒక కూలీ ఆధార్, బ్యాంకు ఖాతా అనుసంధానం జరగకపోయినా మిగతా కూలీల చెల్లింపులు నిలిచిపోయే ప్రమాదముందని చెబుతున్నారు.

# వేలల్లో దరఖాస్తులు.. మోక్షమెప్పుడు?



నాగర్‌కర్నూల్ :పట్టణ ప్రాంతాల్లో అనధికార ప్లాట్లకు సంబంధించి ప్రభుత్వం 2020లో దరఖాస్తులు తీసుకున్నారు. పెద్ద మొత్తంలో వీటిని స్వీకరించినప్పటికీ ఎలాంటి మార్గదర్శకాలు విడుదల చేయలేదు. దీంతో ఎక్కడికక్కడ క్రయ విక్రయాలు నిలిచిపోయాయి. మూడేళ్లుగా స్పష్టత కోసం ఎదురు చూస్తున్నారు. 2020లో ఒక్కో దరఖాస్తుదారుడి నుంచి రూ.1000 కట్టించుకున్నారు. ఎల్ఆర్ఎస్ కింద ఈ నగదు వసూలు చేశారు. అలాంటి ప్లాట్లకు రిజిస్ట్రేషన్ కాకుండా పూర్తిగా నిలిపివేశారు. మరోవైపు అనధికారిక ప్లాట్లను రెగ్యులర్ చేసేందుకు దరఖాస్తులు ఆహ్వానించడంతో వేల సంఖ్యలో వెల్లువెత్తాయి. వాటికి ఇప్పటి వరకూ మోక్షం కలగకపోవడంతో ఆర్థికంగా నష్టం వాటిల్లుతోందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీటికి సంబంధించి మార్గదర్శకాలు విడుదల చేయాలని కోరుతున్నారు. జిల్లాలో నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, అచ్చంపేట, కల్వకుర్తి పట్టణాలతోపాటు పెద్ద మండలాలు అయిన బిజినేపల్లి, తెలకపల్లి, చారగొండ ప్రాంతాల్లో బాధితులు ఎక్కువగా ఉన్నారు. నాకు ఉన్న ఎకరం భూమిలో కొన్ని ప్లాట్లను విక్రయించాం. మూడేళ్లుగా స్పష్టత కోసం ఎదురు చూస్తున్నారు. 2020లో ఒక్కో దరఖాస్తుదారుడి నుంచి రూ.1000 కట్టించుకున్నారు. ఎల్ఆర్ఎస్ కింద ఈ నగదు వసూలు చేశారు. అలాంటి ప్లాట్లకు రిజిస్ట్రేషన్ కాకుండా పూర్తిగా నిలిపివేశారు. మరోవైపు అనధికారిక ప్లాట్లను రెగ్యులర్ చేసేందుకు దరఖాస్తులుతర్వాత ఒక్కసారి వాటన్నింటిని నిలిపేశారు. ఎల్ఆర్ఎస్ కింద డబ్బు చెల్లించాను. మూడేళ్లు అవుతున్నా ఎలాంటి స్పష్టత లేదు. రిజిస్ట్రేషన్ కార్యాలయంలో క్రయ విక్రయాలు కాకుండా ఆపేశారు. స్పష్టమైన వైఖరి చెబితే బాగుంటుంది. అలాగే పొలం విక్రయించినా నాకు డబ్బులు వచ్చేవి. అటు ఇటు కాకుండా అయిపోయింది. ప్రభుత్వం దీనికి శాశ్వత పరిష్కారం చూపాలి. డబ్బులు కట్టించుకున్న ప్లాట్లకు రెగ్యులరైజ్ చేయాలి. కచ్చితమైన నిబంధనలు పెట్టి అమలు చేయాలి. డబ్బులు కట్టేందుకు సిద్ధంగా ఉన్నాం. కానీ ప్రభుత్వం ఎలాంటి ప్రకటన చేయడం లేదు. ప్లాటు కొనుగోలు చేసేందుకు 2020లో రూ.5 లక్షలు చెల్లించాను. అంతలోనే ప్రభుత్వం ఎల్ఆర్ఎస్‌కు దరఖాస్తులు చేసుకోవాలని చెప్పి రిజిస్ట్రేషన్లను నిలిపేసింది. ఇప్పుడు డబ్బులు ఇవ్వడం లేదు. అడిగితే ప్రభుత్వం నుంచి స్పష్టత వస్తే రిజిస్ట్రేషన్ చేస్తానంటున్నారు. 2020లో ఎల్ఆర్ఎస్ కింద దరఖాస్తులు చేసుకున్న వాటికి రెగ్యులరైజ్ చేసేందుకు ప్రభుత్వం నుంచి ఆదేశాలు రావాల్సిందే. ప్రభుత్వం అడిగిన వాటికి ఇటీవలే నివేదికలు పంపించాం. చాలామంది వచ్చి వెళ్తున్నారు. ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు వచ్చే వరకు తాము ఏం చేయలేం.

# విద్యుత్తు బకాయిల పంచాయితీ!



ములుగు జిల్లా: వెంకటాపురం మండలంలోని పర్శికగూడెం గిరిజనులు, విద్యుత్తుశాఖ అధికారుల మధ్య పంచాయితీ నెలకొంది. బకాయి బిల్లులు చెల్లించలేదని గిరిజన గ్రామానికి అర్ధంతరంగా సరఫరాను నిలిపివేయడం వివాదాస్పదమైంది. బిల్లుల వసూలుకు వెళ్లిన అధికారులు మీటర్లకు సంబంధించిన సర్వీసు తీగలను తొలగించడంతో గ్రామస్థులు ఇక్కట్లు పడాల్సి వచ్చింది. ఈ వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. పర్శికగూడెం గ్రామంలో సుమారు 26 నివాస గృహాలు ఉన్నాయి. ఆ పల్లెకు 30కి పైగా విద్యుత్తు కనెక్షన్లను ఏళ్ల కిందటనే ట్రాన్స్‌కో అధికారులు ఇచ్చారు. గిరిజన ఉప ప్రణాళిక పరిధిలో ఉన్న ఈ గ్రామంలోని వినియోగదారుడు 100 యూనిట్ల లోపు విద్యుత్తును ఉచితంగా వినియోగించుకునేలా ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. ఆపై వినియోగానికి బిల్లులను చెల్లించాల్సి ఉంది. ప్రతి నెల మీటర్ రీడింగ్ నమోదు చేసి బిల్లులు అందించాల్సిన విద్యుత్తుశాఖ అధికారులు దాదాపు రెండేళ్లుగా ఆ ప్రక్రియ చేపట్టడం లేదని గిరిజనులు పేర్కొంటున్నారు. గ్రామీణ ప్రాంతం కావడంతో రెండు నెలలకు ఓ సారి రీడింగ్ నమోదు చేస్తూ వినియోగదారులకు బిల్లులు అందజేస్తున్నట్లు అధికారులు వాదిస్తున్నారు. ఇన్నాళ్లుగా బకాయిలు పేరుకుపోయినా ఎందుకు సమాచారం ఇవ్వలేదనేది ప్రశ్నార్థకం. బకాయి బిల్లుల వసూలుకు గాను విద్యుత్తుశాఖ వెంకటాపురం సబ్ డివిజన్‌కు చెందిన అధికారి, ఉప కేంద్రానికి చెందిన మరో అధికారి, లైన్‌మెన్లు శనివారం గ్రామానికి వెళ్లారు. ఒక్కో ఇంటికి రూ.8 వేల వరకు బకాయిలు పేరుకుపోయినట్లు వెల్లడించారు. రెండేళ్లుగా బిల్లులు ఇవ్వకుండా ఒకేసారి గుదిబండ మోపడంపై గిరిజనులు అధికారులను ప్రశ్నించినట్లు తెలుస్తోంది. పలు నివాసాలకు చెందిన మీటరు సర్వీసు వైర్లను తొలగించి స్వాధీనం చేసుకోవడంతో వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో అధికారులు గ్రామానికి సరఫరా అందించే నియంత్రిక వద్ద ఫ్యూజు లను తొలగించారు. రాత్రంతా ఆ పల్లె ప్రజలు అంధకారంలోనే ఉండాల్సి వచ్చింది.

## ఎల్లంల గ్రామ ఉప సర్పంచిపై అవిశ్వాస నోటీసు ఆర్డివోకు సమర్పణ



**జనగామ ఆగస్ట్ 28 (ప్రజామంటలు):**
జనగామ జిల్లా ఎల్లంల గ్రామ పంచాయితీ ఉప సర్పంచి చేగూరి అంజయ్య పై అవిశ్వాస తీర్మానం కోసం సర్పంచ్ ఎర్ర సుజాత, వార్డు సభ్యులైన బిరెల్లి తిరుపతి రెడ్డి,ఎదునూరి ఎల్లమ్మ, బత్తిని వీరస్వామి,బక్క శ్రీలత,బిర్రు సువర్ణ,జడల పుష్ప,జంజాల అభిషేక్ జోషి, జనగామ రెవెన్యూ డివిజనల్ అధికారికి సోమవారం దరఖాస్తు సమర్పించారు. ఉపసర్పంచి అంజయ్య గ్రామ పంచాయతీలోని సభ్యులు ఒంటెద్దు పోకడ వల్ల పంచాయతీ సభ్యులు సర్పంచ్ ఇబ్బంది పెడుతు బిల్లులు,తీర్మానాలపై సంతకాలు పెట్టకుండా, చెక్కులపై సంతకాలు పెట్టకుండా ఇబ్బందులకు గురి చేస్తుండగా సర్పంచ్ వార్డుసభ్యులు, అతన్ని తొలగించడం కోసం అధికారులకు విన్నవించారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో కళాశాలలో రక్షా బందన్



**కోరుట్ల ఆగస్ట్ 28 (ప్రజామంటలు):**
ఏబీవీపీ కోరుట్ల శాఖ ఆధ్వర్యంలో పలు కళాశాలలో రక్షా బందన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాడవేణి సునీల్ కుమార్ మాట్లాడుతూ.... విద్యార్థి పరిషత్ దేశవ్యాప్తంగా రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ఇందులో భాగంగా కోరుట్ల పట్టణంలో కూడా రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించామని “నేను నీకు రక్ష – నీవు నాకు రక్ష” “మనం దేశానికి రక్ష” అనే నినాదంతో ప్రతి సంవత్సరం కూడా రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పవన్, సంజీవ్, మహాదేవ్, మాసం వినయ్, రాఘవేంద్ర, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలు ఇవ్వకపోతే జనగామలో బీఆర్ఎస్ కు పతనం తప్పదు



**జనగామ ఆగస్ట్ 28 (ప్రజామంటలు):**
జనగామ పట్టణంలో మూడో విడత ఇందిరమ్మ లబ్ధిదారులకు వెంటనే ఇండ్ల పట్టాలు ఇవ్వాలని జనగామ కలెక్టర్ కార్యాలయం ముందు సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షత వహించగా సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ఇండ్ల పట్టాల సమస్యను పరిష్కరించాలని లేకపోతే జనగామలో బిఆర్ఎస్ కు
పుట్టగతులు ఉండవని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సీరియల్ నాయకులు బొట్ల శ్రీనివాస్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యుల సుంచు విజేందర్, పోతుకునూరి ఉపేందర్, మూడో విడత ఇందిరమ్మ లబ్ధిదారుల అధ్యక్షులు కళ్యాణం లింగం, పట్టణ కమిటీ సభ్యులు పల్లెర్ల లలిత, పందిళ్ళ కళ్యాణి, బోట్ల శ్రావణ్, తోడి దేవతనం, రమావత్ నాయక్, ఎండి గౌసియా, కచ్చ గళ్ళ వెంకటేష్, దామెర అబ్రహం లింకన్, భూనాద్రి వెంకటేష్, ఎర్ర రజిత, ముసిపట్ల జయ, సిలివేరు ఉపేందర్, వెంగళ దాస్ కుమారు, కొన్ని శాంత ఆనంద్ కౌరు, కర్ణ భవాని, ఎండి నాజియా, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరికలు



**ఎల్కతుర్తి ఆగస్ట్ 28 (ప్రజామంటలు):**
ఎల్కతుర్తి మండలం జీలుగుల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ బొల్లెడ్ల స్వరూప సీనియర్ నాయకులు సమ్మిరెడ్డి హైదరాబాద్ లో ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ ని వారి నివాసంలో కలిసి బీఆర్ఎస్ పార్టీ లో చేరారు. అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు ఎంపీటీసీ స్వరూప, నాయకులు సమ్మి రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ దినదిన అభివృద్ధి చెందిందని, హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నారని వారి నాయకత్వంలో పనిచేయడానికి బీఆర్ఎస్ పార్టీలో జాయిన్ అయ్యామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీనివాస రెడ్డి మరియు తంగేడ రాధిక పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా గంగుల భూమనందం



**మెట్ పల్లి ఆగస్ట్ 28 (ప్రజామంటలు):**
మెట్ పల్లి మార్కండేయ మందిరం ఆలయంలో తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన గంగుల భూమనందం కు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కుల జగదీశ్వర్ నియామకపత్రం అందచేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ చిలివేరి రామకృష్ణ , మెట్ పల్లి పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు ధ్యావనపల్లి రాజారాం, 8వ వార్డు అధ్యక్షులు గంగుల, దేవరాజం, జాతీయ చేనేత ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు ధ్యావనపల్లి గణేశ్ మరియు గంగుల ప్రసాద్, మద్రి నంద కిషోర్, బాలరాజు, రాజేశ్వర్, మరియు అన్నీ వార్డు సంఘ సభ్యులు పాల్గొన్నారు. ఇట్టి ఎన్నికకూ సహకరించిన రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ కి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు.

## చెట్టుకు ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**గొల్లపల్లి ఆగస్టు 28(ప్రజా మంటలు)**



గొల్లపల్లి మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన చింతపండు శ్రీనివాస్ (26) అనే వ్యక్తి ట్రాక్టర్ నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. కొన్ని రోజులుగా ఒక అమ్మాయితో ప్రేమ వ్యవహారంతో సోమవారం తెల్లవారుజామున గ్రామ శివాలయం దగ్గర చెట్టుకు ఉరి వేసుకొని మరణించి ఉన్నాడు. అతని తల్లి చింతపండు సత్తవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గొల్లపల్లి ఎస్సై నరేష్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నడ్డాతో చంద్రబాబు మాటామంతీ

న్యూఢిల్లీ,ఆగస్ట్28 : రాష్ట్రపతి భవన్‌లో ఎన్టీఆర్ స్మారక నాణెళిన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విడుదల చేసిన సందర్భంగా ఆసక్తికరమైన సన్నివేశం చోటుచేసుకుంది. ఈ కార్యక్రమంలో
బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో టీడీపీ అధినేత చంద్రబాబు మాటా మంతీ ఆసక్తికరంగా మారింది. దేశ రాజకీయాలతో పాటు, ఏపీ రాజకీ యాలపై ఇద్దరు నేతల మధ్య చర్చ జరిగిందన్న అనుకుంటున్నారు. ఏపీలో జగన్ పాలన వైఫల్యాలను జేపీ నడ్డాకు చంద్రబాబు వివరించినట్లు సమాచారం.

## ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి 101 బోనాలు సీసీ నగర్ నుంచి భారీ ఊరేగింపు



**సికింద్రాబాద్ ఆగస్టు 28 (ప్రజామంటలు):**
బన్సీలాల్ పేట డివిజన్ సీసీ నగర్ బస్తీ నుంచి ఆదివారం టీపీసీసీ సభ్యులు మర్రి ఆదిత్య రెడ్డి ఆధ్వర్యంలో మహిళలు 101 బోనాలతో సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి ఆలయం వరకు ఊరేగింపు నిర్వహించారు. మహంకాళి అమ్మవారికి బోనాలు సమర్పించి దర్శనం చేసుకున్నారు. సీసీ నగర్ లో వందలాది మంది భక్తులకు అన్నదానం నిర్వహించారు. శివసత్తుల పూనకాలు, డప్పు చప్పులు, మంగళ వాయిద్యాల మధ్య అమ్మవారి బోనాల ఊరేగింపు కన్నుల పండువగా సాగింది. అమ్మవారి ఆశీస్సులతో సనత్ నగర్ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు ఆదిత్యారెడ్డి చెప్పారు. దివంగత మాజీ సీఎం, మాజీ గవర్నర్, తమ తాత మర్రి చెన్నారెడ్డి అడుగుజాడల్లో నడుస్తానని, సనత్ నగర్ ప్రజలకు అండగా ఉంటానన్నారు. ఈ సందర్భంగా టీడీపీ నేత కాంపెల్లి హేమలత మర్రి ఆదిత్యా రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఎన్. విఠల్, డాక్టర్ శివకుమార్, మనోజ్ కుమార్, స్థానిక నాయకులు రాజేందర్, శంకర్, నారాయణ పాల్గొన్నారు.

## కరెంట్ పోల్ వంగింది ముప్పు పొంచి ఉంది



**సికింద్రాబాద్ ఆగస్టు 28 (ప్రజామంటలు):**
బన్సీలాల్ పేట డివిజన్ న్యూ భోలక్ పూర్ మేకలమండి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల సమీపంలో ఉన్న అక్కన్న మాదన్న ఆలయం ఎదురుగా ఉన్న కరెంట్ స్తంభం ఓ వైపు వంగిపోయి ప్రమాదకరంగా ఉంది. ఏ క్షణాన కుప్పకూలుతుందోనని స్థానికులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. గతంలో పలుమార్లు విద్యుత్ శాఖాధికారులకు కరెంట్ పోల్ వంగిపోయిన విషయం గురించి మొరపెట్టుకున్న స్పందించడం లేదన్నారు. ఇప్పటికైన ఏదేని ముప్పు వాటిల్లక ముందే అధికారులు స్పందించి, కొత్త కరెంట్ పోల్ వేయాలని కోరుతున్నారు.

## రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ సర్కారేబౌద్ధనగర్ లో బస్తీపోరు

### - ప్రజా సమస్యల పరిష్కారంలో బీఆర్ఎస్ విఫలం - టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఆదం సంతోష్ కుమార్



**సికింద్రాబాద్ ఆగస్టు 28 (ప్రజామంటలు):**
ప్రజల సమస్యల ఆధ్యయానికి కాంగ్రెస్ చేపట్టిన బస్తీ పోరు కార్యక్రమంలో ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చిన సమస్యల పరిష్కరిస్తామని టీపీసీసీ జనరల్ సెక్రటరీ అదం సంతోష్ కుమార్ అన్నారు. బస్తీపోరు కార్యక్రమంలో భాగంగా సికింద్రాబాద్ నియోజకవర్గం బౌద్ధనగర్ లో పర్యటించిన సంతోష్ కుమార్ మాట్లాడుతూ....అమరుల ఆకాంక్షలను నెరవేర్చడానికి, పాపాత్ముల పరిపాలన అంతమొందించాలన్న సంకల్పంతో కాంగ్రెస్ రంగంలోకి దిగిందన్నారు. తెలంగాణ ప్రజల హక్కులను , ఆస్తులను కాపాడటంతో పాటు నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళ్తుందన్నారు. అహంకారం, అవినీతికి పాల్పడుతూ పనిచేస్తున్న స్థానిక ఎమ్మెల్యే పద్మారావును వచ్చే ఎన్నికల్లో గద్దెదింపడం తమ లక్ష్యమన్నారు. ప్రజలంతా బీఆర్ఎస్ పాలనతో విసిగిపోయి ఉన్నారని, వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీకి చావుదెబ్బ కొట్టేందుకు ఓటర్లంతా సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆదం ఉమాదేవి, ఎన్.ఎస్.యూ.ఐ ఉపాధ్యక్షుడు అదం సృజన్ కుమార్, డివిజన్ అధ్యక్షులు అనిల్ కుమార్, జయరాజ్, మహేందర్, సతీష్, లడ్డూ తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల పట్టణంలో గడప గడపకు కాంగ్రెస్

### - కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుంది :జువ్వాడి నర్సింగ్ రావు





**కోరుట్ల ఆగస్టు 28 (ప్రజామంటలు):**
కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు ఆధ్వర్యంలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమాని కోరుట్ల పట్టణంలో నిర్వహించారు. కోరుట్ల పట్టణంలోని అష్టలక్ష్మి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గడపగడప కాంగ్రెస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగ్ రావు, జువ్వాడి కృష్ణ రావులు మాట్లాడుతూ.... గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం వల్ల ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ అరాచక పాలన నడుస్తోంది వారి పాలనకు త్వరలోనే స్వస్థి చెప్తామని అన్నారు. కేసీఆర్ మొదలు పెట్టిన దళిత బంధు కార్యక్రమం వల్ల ఈ రోజు గ్రామాల్లో దళిత కుటుంబాల మధ్య చిచ్చు రేపుతున్నరు అని అన్నారు. మా నియోజకవర్గ%శీ%లో గ్రామంలో దళిత బంధు కోసం గొడవలు అవుతున్నాయి అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటే దళితులకు .పేద ప్రజలకు అండగా వుండే పార్టీ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాల వారికి న్యాయం. జరుగుతుందని అన్నారు. గడప గడపకు తిరిగిన జువ్వాడి నర్సింగ్ రావు మహిళలకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 500 రూపాయలకు సిలిండర్. ఇంట్లో ఇద్దరు ఉంటే 5000 రూపాయలు. ఒక్కరు ఉంటే 4000 రూపాయల పెన్షన్లు ఇస్తామని ఏ పార్టీ గెలిచిన పెన్షన్లు పోవు అని మహిళకు వివరించారు. అదే విధంగా నిరుద్యోగ యువకులతో మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మొదటి ఏడాది రెండు లక్షల ఉద్యోగులు భర్తీ చేస్తామని తెలియజేశారు. కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రాతినిధ్యం వహిస్తున్న కల్వకుంట్ల విద్యాసాగర్ రావు చేసిన అభివృద్ధి శూన్యం అని అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు చేసిన అభివృద్ధి ఇప్పటికి కనిపిస్తోంది అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా పేదలకు ఇందిరమ్మ ఇల్లు 4000 పైగా ఇచ్చింది మరి మీ బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చినక ఎన్ని ఇండ్లు ఇచ్చారని ప్రశ్నించారు. కేసీఆర్ ఇచ్చిన హామీలు అన్ని తుంగలో తొక్కి పెట్టారు అని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ఇప్పుడు హైదరాబాద్ లోని ప్రభుత్వ భూములను అమ్ముతున్నాడు కానీ కేసీఆర్ కి మళ్ళీ అధికారం ఇస్తే రాష్ట్రాన్ని అమ్ముతాడు అని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు అందరు కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల్లో ఓటు వేయాలని కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పేద ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందుతాయి. అని అన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్. కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజాం మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు మచ్చ కవిత కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర్ గౌడ్ కిసాన్ సెల్ పట్టణ అధ్యక్షులు అమరేందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, అల్లూరి మహేందర్ రెడ్డి, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు నయీమ్, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మేకల నర్సయ్య, కోరుట్ల పట్టణ సహాయ కార్యదర్శి ఎంభేరి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్ కయుం భాయ్, మల్లాపూర్ మండల మాజీ జడ్పీటీసీ ఎలాల జలపతి రెడ్డి, మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుంద్ర శ్రీనివాస్ రెడ్డి, బెజ్జారపు శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి లింగ రెడ్డి, బాపురెడ్డి, కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి, కోరుట్ల పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రిజ్వాన్, కోరుట్ల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పన్నాల అంజిరెడ్డి, ముజిబిత్ హమీద్, లక్ష్మీనారాయణ, ఇంతియాజ్, రాజు, మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెట్టి లింగం, మెట్పల్లి మండల అధ్యక్షుడు అంజిరెడ్డి, ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూడ శ్రీకాంత్, శ్రీను, భాస్కర్, లక్ష్మణ్, కోట గంగాధర్, నర్సక్క తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ కే సాధ్యం

### - టీపీసీసీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోట నీలిమ



**సికింద్రాబాద్ ఆగస్టు 28 (ప్రజామంటలు):**
రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోట నీలిమ అన్నారు. దళితులను మోసం చేసిన స్థానిక మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ వారికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం దళితులను అన్ని విధాలుగా మోసం చేస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బన్సీలాల్ పేట డివిజన్లో 'దళిత గర్జన' పేరుతో ఆదివారం డాక్టర్ కోట నీలిమ ఆధ్వర్యంలో పాదయాత్రను నిర్వహించారు. సీసీ నగర్ లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. బన్సీలాల్ పేట లోని సీసీ నగర్ కాలనీ, ఏ, బీ, సీ, డీ బస్తీల నుండి నల్ల పోచమ్మ అమ్మవారి ఆలయం వరకు పాదయాత్ర కొనసాగింది. రాజీవ్ గాంధీ దళిత స్కాలర్ షిప్ పేరుతో ఆదిత్యా, సౌమ్య అనే ఇద్దరు దళిత విద్యార్థులకు ఉన్నత చదువులు చదువుకునేందుకు రూ.25 వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. ఇంటింటికి వెళ్లి స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆమె మాట్లాడుతూ.... చేవెళ్ల సభలో దళిత, గిరిజనులకు ఇచ్చిన ప్రతి హామీని ఖచ్చితంగా అమలు చేసి తీరుతామని ప్రకటించారు. దళిత రిజర్వేషన్ పెంపు, కార్పొరేషన్ ఏర్పాటు, అంబేద్కర్ అభయహస్తి వంటి అనేక హామీలు ఉన్నాయని గుర్తు చేశారు. డివిజన్ లోని అనేకమంది అర్హులకు కనీసం రేషన్ కార్డులు, పింఛన్లు కూడా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దళిత బంధు పథకం కేవలం బీఆర్ఎస్ నాయకులు, వాళ్ల బంధువులకు ఇప్పించుకున్నారని, సామాన్య ప్రజలకు, అర్హులకు మొండిచేయి చూపించారని అన్నారు. స్థానికులు మాట్లాడుతూ.... తమ సమస్యలను డాక్టర్ కోట నీలిమకు వివరించారు. తమ స్థలం తీసుకొని డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించి తమకు ఇవ్వడం లేదని అన్నారు. తమ ప్రాంతంలో డ్రైనేజీ సమస్య అధికంగా ఉందని , సరిగా మంచినీరు రావడంలేదని, అర్హులకు పింఛను ఇవ్వడంలేదని, ప్రభుత్వ పథకాల అమలులో అర్హులకు అన్యాయమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జె. దేవానంద్, టిపిసిసి మాజీ జాయింట్ సెక్రెటరీ మల్లం రమేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వి. శ్రీహరి, కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ చిరంజీవి, నియోజకవర్గం ఎస్సీ సెల్ చైర్మన్ జి.ఎల్. రమేష్ బాబు, పి. చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పథకాలు అందించడమే లక్ష్యంగా అధికారులు కృషి చేయాలి - అదనపు కలెక్టర్ దివాకర

**జగిత్యాల ఆగస్టు 28 (ప్రజామంటలు):**
జిల్లా ప్రజలకు అభివృద్ధి పథకాలు అందించడమే లక్ష్యంగా చేసుకుని పనిచేస్తు వివిధ సమస్యలపై ప్రజలు అందించిన దరఖాస్తుల పరిష్కార దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు దివాకర అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో వివిధ సమస్యలపై ప్రజావాణిలో ప్రజలు అందిన 21 దరఖాస్తులు స్వీకరించి సత్వర పరిష్కారానికి అధికారులకు ఎండార్స్మెంట్ చేయడం జరిగింది. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు దివాకర మాట్లాడుతూ ప్రజావాణిలో ప్రజలు వారి సమస్యలపై దరఖాస్తులు అందించారని వారు అందించిన దరఖాస్తులను ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా సంబంధిత అధికారులు పరిష్కరిస్తూ ప్రజావాణి పై ప్రజలకు ఒక నమ్మకం కలిగించే విధంగాఅధికారులు పని చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. మెట్ పల్లి మండలం వెంకట్రావు పేట గ్రామం వృద్ధాప్య పింఛన్ పొందుతున్న 15 మంది వృద్ధులు వెంకట్రావు పేట గ్రామం పోస్ట్ ఆఫీస్ ద్వారా పింఛన్ పొందుతున్నామని మా యొక్క వృద్ధాప్యం సందర్భంగా మాకు చాలా దూరంలో ఉన్న పోస్ట్ ఆఫీస్ కి వెళ్లి డబ్బులు తీసుకుని రావాలంటే ఇబ్బందిగా ఉన్నదని వెంకట్రావు పేట గ్రామం గ్రామపంచాయతీ ఆఫీస్ లో పింఛన్ ఇప్పించగలరని దరఖాస్తు సమర్పించారు. తీట్ల కృపజ్యోతి కొండియాల మండలం నమిలొండ గ్రామం ఎస్సీ కులస్తురాలైన దివ్యాంగురాలను ఇంటర్మీడియట్లో క్రాప్ ప్రొడక్షన్ మేనేజ్మెంట్ కోర్సు చేసి ఉన్నారని కుటుంబ పోషణ నిమిత్తం ఉద్యోగం ఇప్పించగలరని దరఖాస్తు సమర్పించారు. ఎలుక మల్లేష్ కొండాపూర్ మండలం వెలగటూర్



డిగ్రీ వరకు చదువుకున్నారని ధర్మపురి మండలం డిగ్రీ కళాశాలలో వాచ్మెన్ ఉద్యోగం ఇప్పించగలరని దరఖాస్తు సమర్పించారు. కె. తిరుపతి జగిత్యాల జిల్లా రవాణా కార్యాలయంలో నవంబర్ 2022 నెలలో తన యొక్క డ్రైవింగ్ లైసెన్స్ రెన్యువల్ చేయించినానని ఇంతవరకు కార్డు రాలేదని తన యొక్క లైసెన్స్ కార్డు ఇప్పించగలరని దరఖాస్తు సమర్పించారు. కోకల రాజయ్య వర్ష కొండ ఫీల్డ్ అసిస్టెంట్ గా 2006 సంవత్సరం నుండి విధులు నిర్వహిస్తున్నానని ఫీల్డ్ అసిస్టెంట్ గా రిజిస్టర్ అయినానని గ్రామ పంచాయతీ నుండి ఆర్డర్ ఇవ్వడం లేదని వికలాంగుడైన తనకు కుటుంబ పోషణ ఇబ్బందిగా ఉన్నదని దయచేసి తనకు ఆర్డర్ ఇప్పించగలరని విన్నవించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు. ప్రజలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లో చేరిన యువకులు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



**జగిత్యాల ఆగస్టు 28 (ప్రజామంటలు):**
జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామానికి చెందిన యువకులు రాయికల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రవిందర్ రావు, ఎంపిటీసీ కొమ్ముల రాధా ఆదిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు మరం పల్లి గంగాధర్, వార్డు సభ్యులు ఉట్నూర్ లావణ్య హనుమండ్లు, మాజీ ఉప సర్పంచ్, బుసనవెని శ్రీనివాస్ యాదవ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అంతడుపుల లక్ష్మణ్, పుల్లూరి రాజు, బొడుగం శ్రీనివాస్, జక్కుల సాగర్ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటి పర్తి జీవన్ రెడ్డి సమక్షంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ లో చేరారు. యువకులకు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.

## మానవహారంతో ఏఎన్ఎంల నిరసన అరగంట పాటు అంబేడ్కర్ చౌరస్తాలో స్తంభించిన ట్రాఫిక్ ప్రభుత్వం దిగి రాకుంటే సమ్మె ఉధృతం చేస్తా%శీ : %రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాండ్ల మధురిమ



**జగిత్యాల ఆగస్టు 28 (ప్రజామంటలు):**
వైద్య, ఆరోగ్య శాఖలో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ లో ఏఎన్ఎంలుగా 16 ఏళ్లుగా ప్రజలకు వైద్యసేవలు అందిస్తున్నామని మమ్మల్ని రెగ్యులరైజ్ చేసి ఆదుకోవాలని ఏఎన్ఎం ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాండ్ల మధురిమ ముఖ్యమంత్రి కేసీఆర్ ను కోరారు. జగిత్యాల ఆర్డీఓ కార్యాలయం ఎదుట జిల్లాలోని సెకండ్ ఏఎన్ఎం లను రెగ్యులరైజ్ చేయాలని ఏఐటియూసి అనుబంధ తెలంగాణ ఏఎన్ఎం ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాండ్ల మధురిమ నాయకత్వంలో జరుగుతున్న సమ్మె సోమవారం 13వ రోజుకు చేరుకోగా ఏఎన్ఎంలు అంబేద్కర్ చౌరస్తాలో మనవహారంగా ఏర్పడి నోటిఫికేషన్ వద్దు. రెగ్యులరైజ్ ముద్దు అంటూ నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. దీంతో అంబేద్కర్ చౌరస్తాలో నాలుగు వైపులా వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ స్తంభించిపోయింది. జగిత్యాల టౌన్ ఏఎస్ఐ వేణుగోపాల్ రావు మహిళా సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని ఏఎన్ఎం నేతలతో మాట్లాడి ట్రాఫిక్ క్లియర్ చేశారు. మాకు న్యాయం జరిగేవరకు శాంతియుత పోరాటం చేస్తూనే రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెను ఉధృతం చేస్తామని మధురిమ హెచ్చరించారు. కార్యక్రమంలో నిరజ, పద్మ, ఎలిజబెత్, ఊర్మిల, శిరీష, మేరీ, శారద, శిరీష, సుప్రియ, జయప్రద, ప్రశాంతి, రాజమణి, జమున, స్వరూప, చిలుకమ్మ, సుజాత,గణిత, సరోజ, పుష్ప, సౌజన్య, రమాదేవి, జ్యోతి, రజిత, విజయలక్ష్మి, రాధ, శైలజ, సునీత, అహల్య, లక్ష్మీకాంత, సుగుణ, మహేశ్వరి, షాలిమున్నీసా, సుమలత తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీగా నేను చేసిన అభివృద్ధిని పంపిస్తున్నా

### - మాజీ ఎంపీ వినోద్ కుమార్ చర్చకు రమ్మంటే రాలే - కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్



**హుస్నాబాద్ ఆగస్టు 28 (ప్రజామంటలు):**
సోమవారం హుస్నాబాద్ పట్టణంలోని ఎస్ఆర్ఆర్ ఫంక్షన్ హాల్ నందు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... ఇక్కడ ఎమ్మెల్యే అభివృధ్ధి చేయలేదని పేద ప్రజలకు ఎంతమందికి డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇచ్చారని అడుగుతున్నా? నియోజకవర్గానికి ఒక్క విద్యాలయం తీసుకువచ్చారా? టూరిజం ప్యాకేజీ తీసుకొచ్చారా? సర్వాయి పాపన్న, పొట్లపల్లి రాజన్న, హుస్నాబాద్ ఎల్లమ్మ, కొత్తకొండ వీరభద్రన్న ను ఏమైనా అభివృద్ధి చేశారా అంటూ ప్రశ్నించారు. ముఖ్యమంత్రి మీ ఇంటికి వస్తాడు కదా ఈ పది సంవత్సరాల కాలంలో గౌరవెళ్లి ప్రాజెక్టు పూర్తి చేయలేదని పొన్నం విమర్శలు గుప్పించారు. మీరు ఇచ్చిన హామీలను అమలు లేదని ఎద్దేవా చేశారు. పార్లమెంట్ నియోజకవర్గానికి ఇద్దరు బీసీలను పోటీలో నిలపాలని అధిష్టానం నిర్ణయం మేరకు హుస్నాబాద్ నుంచి అభ్యర్థిగా దరఖాస్తు చేసుకున్నానని ఆయన వెల్లడించారు. 3 0సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘ అనుభవం ఉన్న నాయకుడిగా చెబుతున్నా కార్యకర్తలు అధైర్యపడవద్దని ఖచ్చితంగా కాంగ్రెస్ పార్టీ ఇక్కడ పోటీలో ఉంటుందని ఆయన తెలిపారు. ఈ ప్రాంత విషయాలను, కార్యకర్తల మనోభావాలను జాతీయ రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకెళతానని పొన్నం వివరించారు. ఈ సమావేశంలో పిసిసి సభ్యులు కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిత్తారి పద్మ, సిద్దిపేట జిల్లా ప్రధానకార్యదర్శి చిత్తారి రవీందర్, హుస్నాబాద్, అక్కన్నపేట, కోహెడ, చిగురుమామిడి మండల పార్టీ అధ్యక్షులు బంక చందు, జంగపల్లి అయిలయ్య, మంద ధర్మయ్య, కంది తిరుపతి రెడ్డి లతో పాటు కౌన్సిలర్లు తదితరులున్నారు.

# సత్వర న్యాయం లక్ష్యం కావాలి..!

మన న్యాయవ్యవస్థ ఇంకా బ్రిటిష్ కాలంనాటి పరిస్థితులకు అనుగుణంగానే సాగుతోంది. న్యాయ వ్యవస్థతో పాటు చట్టాలు, శిక్షల్లో భారతీయీకరణ జరగాల్సి ఉంది. ఇటీవల మన ఐపిసి స్థానంలో కొత్త చట్టాలు ప్రవేశ పెట్టిన దరిమిలా దీనిపై చర్చ చేయాలి. ఎందుకంటే పెరుగుతున్న నేరాలు, కొత్తకొత్త మోసాలు, ఐటి మోసాలు, అత్యాచారాలు వంటి వాటిని పరిశీలించి చట్టాలను మార్పు చేసుకోవాల్సి ఉంది. అంబేద్కర్ మహాశయుడి ఆలోచనలకు అందని విధంగా మన రాజకీయాలు మారుతున్నాయి. సామాన్యులకు న్యాయం అందకుండాపోతోంది. నిరంతరం రాజకీయ కేసులు తప్ప సామాన్యుల పక్షాన న్యాయవ్యవస్థ బలంగా నిలబడడం లేదు. నేటికీ ఎందరో చేయనినేరాలకు జైళ్లలో మగ్గుతున్నారు. ఇలాంటి వారిని ఎలా బయటకు తీసకుని వస్తారన్నది కూడా ముఖ్యం. అలాగే ఎలాంటి కేసునైనా కనీసం 3నెలల్లో ముగించి తీర్పును ఇచ్చేలా కఠిన చట్టాలను అమలు చేయాలి. ఇటీవల తెలంగాణలో పలువురు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడింది. దీనిపై కొందరు సుప్రీంను ఆశ్రయించి స్టే తెచ్చుకున్నారు. నిజానికి ఎన్నికలయిన ఓ నెలరోజుల్లో గా ఎన్నికైన ప్రజాప్రతినిధులపై ఏవైనా కేసులు ఉంటే తేల్చేయాలి. ఏళ్లతరబడి కేసునలు నాన్చేయడం వల్ల ఐదేళ్ల పుణ్యకాలం గడిచిపోతోంది. చిట్టచివరకు ఎన్నికల ముందు తీర్పులు వ్యతిరేకంగా వచ్చినా చేయగలిగేది ఏమీ లేదు. కనుక వీటిపైనా దృష్టి సారించాల్సి ఉంది. న్యాయవ్యవస్థలో సమూల మార్పులు జరగాలని గుర్తు చేసుకోవాలి. ప్రధానంగా స్థానిక భాషల్లో కోర్టు కార్యకలాలపాలు సాగాలి. కోర్టుల్లో న్యాయ చర్చలను స్థానిక భాషల్లో చర్చించేలా చట్టం చేసుకోవాలి. గతంలో ప్రధాని మోడీ కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు. కాబట్టి ఇప్పుడీ విషయంపై చర్చించాల్సిన అవసరం ఉంది. ప్రజలకు అర్థంకాని భాషలో కాకుండా ప్రజలకు అర్థం అయ్యే భాషలో న్యాయచర్చలు సాగాలి. కోర్టుతీర్పులు స్థానిక భాషల్లో విడుదల చేయాలి. పాలకులు పేదలకు న్యాయన్ని చేరువ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలి. అనేక సంస్కరణలు తీసుకుని వచ్చామని చెబుతున్న ప్రధాని మోడీ ఈ న్యాయవ్యవస్థలో ఉన్న లోటుపాట్లను గుర్తించి తక్షణ చర్యలకు పూనుకోవాలి. పార్లమెంట్ వేదికగా దీనికి శాశ్వత పరిష్కారం చూపాలి. ఇప్పటివరకు పనిచేసిన న్యాయమూర్తులు ఆయా సందర్భాల్లో తమ విలువైన సూచనలు చేశారు. వాటిని సలహాలుగా తీసుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు సాగాలి. ప్రజలకు ఏంచేస్తే సత్వర న్యాయం అందుతుందో ఆలోచించాలి. అవసరమైతే మాజీ ప్రధాన న్యాయమూర్తులు, న్యాయమూర్తుల సలహాలు తీసుకోవాలి. ప్రతిపేదవాడికి న్యాయం అందించడమే న్యాయమూర్తి ప్రధాన లక్ష్యం కావాలి. దేశంలో న్యాయం పట్ల జరుగుతున్న ఆలస్యాన్ని గుర్తించి సత్వర న్యాయం అందేందుకు అసవరమైన చర్యలను చేపట్టాలి. నిర్ణిత కాలంలోగా న్యాయ విచారణలు, తీర్పులు వచ్చేలా నట్టబద్ధం చేసుకోవాలి. ఇదే సందర్భంలో పెండింగ్ కేసులు సమస్యగా మారాయని కూడా గుర్తించి వాటిని వెంటనే పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకోవాలి. ప్రతి తీర్పులోనూ ప్రజలకు న్యాయం జరిగిందన్న భావన కలగించాలి. రాజకీయ నాయకుల కేసుల విషయలంఓ త్వరగా విచారణ జరిపి శిక్షలు వేస్తే మంచిది. కోర్టు తీర్పులను అమలు చేయని ప్రభుత్వాలపై కఠిన చర్యలకు అవకాశం ఉండాలి. ఇటీవల పలువురు సుప్రీం చీఫ్ జస్టిస్‌లుగా పనిచేసిన వారు న్యాయవ్యవస్థలో అనేక మార్పులకు శ్రీకారం చుట్టారు. ఇవన్నీ కూడా పేదలకు సత్వర న్యాయం అందాలన్న తపనతో చేసినవే తప్ప మరోటి కాదు. భారత న్యాయ వ్యవస్థ సాధారణ ప్రజలకు ఎంతో దూరంలో నిలిచిందన్న ఆరోపణల్లో వాస్తవాలను గుర్తించాలి. ఇప్పటికీ కోట్ల మంది అణగారిన వర్గాల ప్రజలకు న్యాయ సహాయం అవసరం ఉంది. తమకు అన్యాయం జరిగిందని భావించిన ప్రతి వారూ కోర్టులకు వెళ్లడం లేదు. ఎందుకంటే కోర్టులకు వెళితే తేలేదేమీ లేకపోగా అనవసర కాలయాపన, డబ్బులు దండగ అన్న భావనలో ప్రజలు ఉన్నారు. అవసరమైన వెంటనే న్యాయ వ్యవస్థను ఆశ్రయించడానికి ఇంకా వారు జంకుతూనే ఉన్నారు. న్యాయవ్యవస్థ రాజ్యాంగబద్ధమైన విధులు నిర్వర్తి స్తున్నప్పటికీ నిర్ణీత కాలవ్య వధిలో కోర్టుల్లో కేసులు తేలడంలేదు. తీర్పులు వచ్చాక అమలు కావడం లేదు. వివేకానందరెడ్డి హ్యతకేసు, కోడికత్తి కేసులు తీసుకుంటే ఎంతలా జాప్యం జరుగుతుందో చూడవచ్చు. పోలీసుల విచారణలో జాప్యం.. కోర్టుల్లో జాప్యం వంటివన్నీ పోవాలి. కేసు తీవ్రతను బట్టి సత్వర విచారణ, తీర్పులు రావాలి. ఇందుకు అవసరమైతే.. మనదేశం వేల ఏళ్లుగా అనుసరించిన రాజ్యాంగ వ్యవస్థలను, న్యాయవ్యవస్థలను, ఇతర దేశాల్లో అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేయాలి. నిజానికి కోర్టులు, రాజ్యాంగం పట్ల ప్రజలకు సరైన అవగాహన లేదు. ప్రజలను కోర్టులకు చేరువ చేయడం రాజ్యాంగ విధి కావాలి. రాజ్యాంగం అంటే పాలకులకు సంబంధించిన వ్యవహారంగా ఉండరాదు. న్యాయ వ్యవస్థపై అవగాహన కల్పించేందుకు, విశ్వాసం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలి. ప్రజలకు న్యాయవ్యవస్థ పట్ల విశ్వాసం కలిగించాలి. లోకల్ కోర్టులను పెంచి సత్వర న్యాయం కలిగించాలి. మన న్యాయవ్యవస్థ, ప్రొసీడింగ్స్ ఇంకా ఆంగ్లేయులనాటి విధానాలనే అవలంబిస్తోందన్న ఆరోపణల నుంచి బయటపడి పటిష్టమైన న్యాయ చట్టాలను రూపొందిం చాలి. దీనిని ప్రాతిపదికగా తీసుకుని మన పాలకులు న్యాయవ్యవస్థలో సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి. సత్వర న్యాం అందడం కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలి.




## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్ " లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.com కు పంపవచ్చు....

-ఎడిటర్

## విశ్వాసం....

మమ్మీ మన ఇంట్లో జూలి(కుక్క)ను ఎందుకు పెంచుతున్నావు? అంటూ ఎంతో బాధగా రమ్యతో అంటాడు రాము. అది కాదురా! నీకేమైంది అసలు. విషయం చెప్పు. ఇంతకీ అది మన ఇంటికి ఎంతో కాపలాగా ఉంటుంది.

మనం ఎప్పుడైనా ఇంటి నుండి ఊరెళ్ళినప్పుడు మన ఇంటిని జాగ్రత్తగా చూసుకుంటుంది దొంగలు రాకుండా కాపలాగా మన ఇంటిని కాపాడుతుంది అని రమ్య అంటుండగా వెంటనే రాము అందుకేరా దాన్ని పెంచుతున్నావు అంటూ ఏదో అర్థంకాని ముఖంతో అక్కడి నుండి సోఫా దగ్గర నుండి వెళ్లబోతుండగా...ఇదంతా పోనీ గాని నీకు ఏమయింది చెప్పు రా... రమ్య అడుగగా..

కాదు మమ్మీ!! రోజు చెప్పులతో ఆడుకుంటుంది జూలి. అయినా నేను వెళ్లేసరికి ఏమి చేయనట్లుగా నటిస్తూ వెంటనే నా చెప్పులు నాకు ఇచ్చేస్తుంది. ఏమైనా గానీ దాన్ని ఇంట్లో నుంచి పంపియ్యాలి మమ్మీ అంటూ దీనంగా రాము చూపు!!

వద్దు మమ్మీ...!! జూలీ మనకొద్దు...!! రెండు మూడు రోజులుగా మమ్మీ తో గొడవ పడుతున్న రాముని వాళ్ల డాడీ వచ్చి వద్దురా దాని గురించి నీకెందుకు? ఎంచక్కా హొంవర్క్ చేసుకో ఎప్పుడు ఎక్కడపడితే అక్కడ మీ వస్తువులన్నీ పడేసుకుంటూ తిరుగుతావు. అసలు అంత మతిమరుపు ఎందుకు రా నీకు ?? ఈవారంలో నీకు కొనిచ్చిన పలక మూడవది ... అసలు ఈ పలకలన్నీ ఎక్కడ పడేసుకుంటున్నావురా ??



సాయంత్రం లోగా నీ పలకలు ఎక్కడ పడేసుకున్నావో వెతుక్కోని తీసుకురాకపోతే మీ టీచర్ తో చెప్పి కొట్టిస్తా అని మందలించాడు రాము డాడీ ఆకాష్.

వెంటనే మమ్మీ దగ్గరికి వెళ్లి కూర్చున్నాడు రాము ఏడ్చుకుంటూ.... మమ్మీ- అసలేంటి రా నీ ఏడుపు? రోజు ఏదో ఒకటి నీతో...!అని అంటుండగానే జూలి పలక తీసుకువచ్చి రాము చేతికి ఇస్తుంది...

వెంటనే రాము లేచి పలక తీసుకొని జూలిని హత్తుకొంటాడు.... అది చూసి చిన్నగా నవ్వుతూ రమ్య...జూలి ( కుక్క ) విశ్వాసం గల జంతువురా, మరి దాన్ని ఇంటి నుండి పంపించమన్నావు చూసావా అదే నీ పలక వెతుక్కచ్చింది.

**డాక్టర్. చిటికెన కిరణ్ కుమార్**
**– సిరిసిల్ల, 9490841284**

# అన్య భాషా మాధ్యమం వద్దు... తెలుగు మాధ్యమమే ముద్దు

## ఆగస్టు 29...తెలుగు భాషా దినోత్సవం....




ప్రపంచ వ్యాప్తంగా ఉన్న విజ్ఞానాన్ని తెలుసు కోవడం, తెలుసుకున్న జ్ఞానాన్ని అనుభవాన్ని సంస్కృతిని, సంప్రదాయాన్ని తర్వాతి తరాలకు అందించడానికి ఉపకరించే సాధనం మాతృభాష. గతానికి వర్తమానానికి భవిష్యత్తుకు వారధి కూడా మాతృభాషే. భాష అనేది చరిత్ర గమనానికి, సామాజిక పరిణామానికి మూలాధారం. మాతృభాష అనగా శిశువుకు తల్లి ఉగ్గుపాలతో నేర్పినటువంటి భాష. ఈ మాతృభాష ప్రతి శిశువుకు సహజంగా ఎలాంటి ప్రయత్నం అవసరం లేకుండానే వస్తుంది. మాతృభాష ద్వారా నేర్చుకున్న విద్య సులభంగా అవగత మవుతుంది. అంతేకాక విద్యార్థిలో ఉన్న సృజనాత్మక శక్తులను వెలికి తీస్తుంది. తద్వారా ఇతర భాషలు నేర్చుకోవడానికి మాతృ భాష ఎంతో సహాయకారిగా ఉంటుంది. ప్రాథమిక స్థాయిలో మాతృభాషా మాధ్యమం అనివార్యమైన అవసరమని భారత రాజ్యాంగం (అధికరణం 350 ఎ), కొఠారీ కమిషన్ చెప్పింది. 2010లో భారత ప్రభుత్వం తెచ్చిన విద్యాహక్కు చట్టం విభాగం 29(2)లో ఎలిమెంటరీ స్థాయిలో వీలైనంత వరకు మాతృభాషా మాధ్యమాన్నే అమలు చేయాలని నిర్దేశించింది. నూతన జాతీయ విద్యా విధానం (2020) కూడా ఐదవ తరగతి వరకు మాతృభాష లోనే బోధన జరగాలి అని చెబుతోంది. అంతర్జాతీయ సంస్థలన్నీ- యునెస్కో, వరల్డ్ బ్యాంక్, వరల్డ్ డిక్లరేషన్ ఆన్ ఎడ్యుకేషనల్ ఫరాల్ (ఎఫ్ఎఫ్ఎ) జనరల్ అసెంబ్లీ లాంటి సంస్థలన్నీ పిల్లలకు ప్రాథమిక విద్యని మాతృభాషలో నేర్చుకునే హక్కుందని నిర్ధారించాయి. ప్రాథమిక స్థాయి వరకు తెలుగు మాధ్యమం లోనే విద్యాబోధన చేసి 6వ తరగతి తరువాత ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టాలని, తెలుగు, ఆంగ్ల మాధ్యమాలు రెండింటినీ కొనసాగిస్తే ఎవరికి ఇష్టమైన మాధ్యమంలో వాళ్లు విద్యాభ్యాసం చేస్తారనేది అనేకమంది వాదన. వాస్తవానికి తెలుగు మాధ్యమాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నది తెలుగు జాతి. ప్రపంచంలో "మా తల్లి భాష మాకొద్దు, ఇతర భాషల ముద్దు" అని చెప్పగలిగే జాతి ఏదైనా ఉంది అంటే నిస్సిగ్గుగా అది తెలుగు జాతి మాత్రమే. "తెలుగుకు" పట్టిన ఈ "తెగులు" ఈనాటిది కాదు. కాలక్రమేణ, అవిభక్త ఆంధ్ర దేశం పూర్తిగా మారిపోయి ప్రస్తుతం ఆంగ్ల దేశంగా రూపుదిద్దుకుంటోంది. ఆంగ్ల మాధ్యమంలో చదివితే పిల్లలు గొప్పవారు కాగలరని, తెలుగు మాట్లాడితే చులకన అనే భావన వల్ల, ఆంగ్ల భాషకు ప్రాధాన్యత పెరిగి, తెలుగు భాష నిరంతర నిర్లక్ష్యానికి గురి అవుతున్నది. తెలుగు భాషను నికోలే కొంటి "ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్" అని 1402 లోనే ప్రశంసించారు. పరభాష ద్వారా ప్రాథమిక తరగతుల విద్యార్థులకు పాఠాలు చెప్పే విధానం పూర్తిగా అశాస్త్రీయమని, కాలహరణ హేతువని, బావి పౌరులను బానిసలుగా చేస్తుందని విద్యా వేత్తలు అభిప్రాయ పడుతున్నారు. పిల్లల సొంత ఆలోచనలను పెంపొందించడానికి, వారి సాంస్కృతిక బానిసత్వానికి మార్గం ఏర్పడుతుందని, విజ్ఞానానికి – విద్యార్థులకు మధ్య ఒక అడ్డుగోడలా సృష్టిస్తుందని, తమ చుట్టూ ఉన్న జీవిత విలువలను తెలియని విద్యార్థులను, విషయ పరిజ్ఞానం లోతుగా తెలీని, ఉపాధ్యాయులు చెప్పింది చెప్పినట్లు, నోట్సు కాపీ చేస్తూ, కంఠస్తం చేసే యంత్రాలుగా మారుస్తుందని విద్యాధికుల, మానసిక శాస్త్ర వేత్తల భావన. తనకు అర్థం కాని, సాధికారికత ఏమాత్రం చేకూర్చని భాషకు సంబంధించిన విషయాలను, బట్టీ పట్టి తమ తల్లిదండ్రులను మురిపింప చేస్తూ, తమను తాము, తమ పోషకులను, మోసం చేసుకోవడం అవుతుందని విజ్ఞులు, ప్రాజ్ఞులు ఎంత మొత్తుకున్నా, అర్థం చేసుకునే వారు భూతద్దానికీ అగుపించడం లేదంటే అతిశయోక్తి లేదు...మొగల్ చక్రవర్తి ఔరంగజేబు అరబ్బీ భాషలో తనకు పాఠాలు బోధించి, తన బాల్యం అంతా వృధా పరిచారని, తన గురువుకు రాజ్య బహిష్కరణ లాంటి తీవ్ర శిక్ష విధించిన విషయం చరిత్ర చెప్తుంది. ఔరంగజేబు తన గురువుకు రాసిన నాటి చారిత్రాత్మక ఉత్తరాన్ని 1910లో కొమర్రాజు లక్ష్మణరావు తెలుగులోకి అనుమతించడమే కాక, తన కాలం నాటి ఆంగ్ల మాధ్యమం చదువుల వల్ల భవిష్యత్ తరాలు ఔరంగజేబు లాగా మనలను తప్పు పడతా యని హెచ్చరించారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో, కేజీ నుండి పూర్తిగా ఆంగ్ల మాధ్యమం పెడదామన్న సీఎం జగన్ ప్రభుత్వ నిర్ణయాన్ని, హై కోర్టు నిర్ద్వందంగా త్రోసి పుచ్చింది. ఇదైనా పాలకులకు గుణపాఠం కావాలి. ప్రైవేటు పాఠశాలలో తెలుగు మాధ్యమంలో, ప్రాథమిక విద్య దాదాపు కనుమరుగయింది. తెలుగు భాషకు.. తెలుగు తనానికి చోటు లేకుండా పోతున్నది. ఈ తరం విద్యార్థులకు తెలుగు ప్రాచీన వైభవం, సంస్కృతి సంప్రదాయాల పట్ల కనీస అవగాహన లేకుండా పోతున్నది. 'సంస్కృతంబులోని చక్కెర పాకంబు అరవ భాషలోని అమృతరాశి కన్నడంబులోని కస్తూరి వాసన కలిసిపోయె తేట తెలుగు నందు". అని మిరియాల రామకృష్ణ పేర్కొన్నట్లు సంస్కృతంలోని తియ్యదనమూ, తమిళంలోని అమృతత్వమూ, కన్నడంలోని సుమధుర పరిమళమూ కలగలిసిన కమ్మనైన భాష మన తెలుగు, భారత దేశంలోనిఅతి ప్రాచీన భాషల్లో తెలుగు కూడా ఒకటి. 'తెలుగదేల యన్న దేశంబు తెలుగేను తెలుగు వల్లభుండ తెలుగొకండ యెల్ల నృపులు గొలువ యెఱుగ వే బాసాడి, దేశ భాషలందు తెలుగు లెస్స".....అని ఆంధ్రభోజుడు శ్రీకృష్ణదేవరాయులు నుడివినట్లు దేశభాషలలో తెలుగుకు ప్రత్యేకత ఉంది. దేశ భాషలందు "తెలుగు లెస్స" అన్న నానుడి దేశ భాష లందు "తెలుగు లెస్" అనే దురవస్థకు రాబోతోంది. తెలుగు రాష్ట్రాలలో తెలుగును నిర్లక్ష్యం చేస్తుంటే.... దేశ ప్రధాని నరేంద్ర మోడీ, గుజరాత్ ముఖ్య మంత్రిగా ఉంటూ, అహమ్మదాబాద్, సూరత్ లాంటి పట్టణాలలో, తెలుగు వారికోసం తెలుగు మాధ్యమ బడులు నడిపారు. ఇప్పటికీ అవి నడుస్తూనే ఉన్నాయి. అంతే కాదు, 2017లో కేంద్ర ప్రభుత్వ బళ్ళలో కూడా తెలుగు తప్పని సరి అని ప్రధాని అన్నారు కూడా. భారత తాజా మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, "మాతృ భాష కళ్ళ వంటిది, పరాయి భాష కళ్ళద్దాల వంటిది, కళ్లు లేకుండా, అద్దాలు పెట్టుకోవడం వల్ల ఉపయోగం శూన్యం". అన్న మాటలను మననం చేసుకోవాల్సిన అవసరం అనివార్యంగా ఉంది.



రామ కిష్టయ్య సంగన భట్ల..
9440595494

## అట్టడుగున భారత్..!

అంతర్జాతీయ సూచికల్లో ఏడాదికేడాది దిగజారుతూ వస్తున్న భారత్ స్థానం స్త్రీ, పురుష సమానత్వం విషయంలోనూ అట్టడుగుకు పోవడం అత్యంత బాధాకరం. ప్రపంచ ఆర్థిక వేదిక (డబ్ల్యుఇఎఫ్) ఎంపిక చేసిన 146 దేశాల్లో స్త్రీ, పురుషుల మధ్య అంతరాలపై అధ్యయనం చేసి బుధవారం ప్రకటించిన వార్షిక నివేదిక–2022లో భారత్ 135వ స్థానంలో నిలిచింది. గత ఏడాది 156 దేశాల్లో 140వ స్థానంలో ఉండేది. అంటే ఇంతకుముందు మన దేశం కంటె దిగువన 16 దేశాలుండగా ఈ ఏడాది 11 మాత్రమే ఉన్నాయి. అంతర్జాతీయ సూచికలు సాపేక్ష ప్రాతిపదికపై నిర్ణయిస్తారు. కాబట్టి భారత్ పరిస్థితి దిగజారినట్టే! అంతేగాక మన ఇరుగు పొరుగు దేశాలైన బంగ్లాదేశ్, నేపాల్, శ్రీలంక, మాల్దీవులు, భూటాన్ కూడా మనకన్నా మెరుగైన స్థానాల్లో ఉన్నాయి. బంగ్లాదేశ్ 71, నేపాల్ 96వ ర్యాంకుల్లో నిలవడం గమనార్హం. మన కంటె దిగువన పాకిస్థాన్, కాంగో, ఆఫ్ఘనిస్తాన్ వంటి సంక్షుభిత దేశాలున్నాయి. ఈ సూచికల నాలుగు ప్రాతిపదికల్లో ఒకటైన ఆరోగ్యం, మనుగడ అంశంలో భారత్ 146వ స్థానంలో అంటే చిట్టచివరన ఉంది. ఆర్థిక భాగస్వామ్యం, అవకాశాలు అంశంలో 143వ స్థానంలో ఉంది. కాగా విద్యా సముపార్జన అంశంలో 107వ స్థానంలోనూ రాజకీయ సాధికారత అంశంలో 48వ స్థానంలో ఉంది. ప్రజల దైనందిన జీవనానికి ముఖ్యమైనవి, మానవాభివృద్ధి సూచికల్లో ప్రధానమైనవీ అయిన మొదటి మూడు అంశాల్లో సుమారు 66 కోట్ల మహిళా జనాభాగల భారత్ దయనీయమైన స్థానంలో ఉందన్నమాట.

ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న లింగ వ్యత్యాసాన్ని పూడ్చటానికి మరో 132 ఏళ్లు పడుతుందని డబ్ల్యుఇఎఫ్ పేర్కొనడంలోనే ఈ సమస్య ఎంత తీవ్రమైనదో విదితమవుతుంది. శ్రామిక శక్తిలో పెరుగుతున్న లింగ వ్యత్యాసం, జీవన వ్యయ సంక్షోభం మహిళలను తీవ్రంగా దెబ్బ తీస్తుందని ఈ నివేదిక చేసిన హెచ్చరిక భారత పాలకులకు కనువిప్పు కావాలి. 2021 నుంచి పురుషులు, మహిళలకు ఇద్దరికీ కార్మిక శక్తి భాగస్వామ్యం తగ్గిపోయిందని నివేదిక తెలిపింది. కనుక ఉపాధిపై ముఖ్యంగా మహిళా ఉపాధి కల్పనపై శ్రద్ధ పెట్టాలి. మహిళా శాసన సభ్యులు, సీనియర్ అధికారులు, మేనేజర్లలో మహిళల వాటా 14.6 శాతం నుంచి 17.6 శాతానికి పెరగడం, వృత్తి, సాంకేతిక ఉద్యోగాల్లో కూడా 29.2 శాతం నుంచి 32.9 శాతానికి పెరగడం సానుకూల పరిణామమే అయినా ప్రపంచవ్యాప్తంగా శాస్త్ర సాంకేతిక పురోగమనంతో పోల్చితే ఇది చాలదు. స్త్రీ, పురుష అంతరాలు అతి తక్కువగా ఉన్న దేశంగా ఐస్‌లాండ్ తన నంబర్ వన్ ర్యాంక్‌ను తిరిగి నిలబెట్టుకోవడంలో ఈ అంశాలు కీలకమన్న విషయం గుర్తించాలి.

నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడ్డాక, మరీ ముఖ్యంగా రెండోసారి గద్దెనెక్కిన అనంతరం వెలువడిన అంతర్జాతీయ నివేదికల్లో భారత్ ర్యాంకింగ్ దిగజారుతూనే ఉంది. ఐక్యరాజ్య సమితి పరిధిలోని యునిసెఫ్, మానవ హక్కుల సంస్థ, ఇంకొన్ని సంస్థలు విడుదల చేసే నివేదికల్లో, ఆకలి సూచీ వంటి వాటన్నిటిలోనూ భారత్ స్థానం అట్టడుగునే! దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు దోహదపడే ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వంటి ప్రపంచబ్యాంకు ఇచ్చే ర్యాంకింగ్ మాత్రమే ఇందుకు మినహాయింపు. గడచిన మూడు దశాబ్దాలుగా దేశంలో అమలు చేస్తున్న నయా ఉదారవాద ఆర్థిక విధానాల మూలంగానే పేదరికం పెరగడం, ఆదాయ అంతరాలు పెచ్చరిల్లడం వంటివి జరుగుతున్నాయన్నది వాస్తవం. మోడీ సర్కారు ఆ విధానాలను మరింత వేగవంతంగా అమలు చేయడంవల్లనే భారత్ అంతర్జాతీయ ర్యాంకింగ్ అంతకంతకూ దిగజారుతోంది. దేశ విదేశీ కార్పొరేట్లకు దోచిపెట్టే విధానాలను వేగంగా అమలు చేయాలంటే వాటిని జనం ప్రతిఘటించకుండా ప్రజల ఐక్యతను దెబ్బ తీసేందుకు బిజెపి మత వైషమ్యాలను రెచ్చగొడుతోంది. అంతర్జాతీయంగా గౌరవప్రదమైన ర్యాంకింగ్‌లో భారత్ ఉండాలంటే నయా ఉదారవాద విధానాలు పోవాలి.

## భారతదేశంలో ఆయుర్వేద పర్యటనల వివరాలు..!

వైద్యం మరియు పునరుజ్జీవనం యొక్క శాస్త్రం, ఆయుర్వేదం భారతదేశంలో 5000 సంవత్సరాలకు పైగా సాధన చేయబడుతోంది. ఇది చాలా సంవత్సరాలుగా ప్రపంచ దృష్టిని ఆకర్షించడం ప్రారంభించింది, భారతదేశాన్ని ఆయుర్వేద పర్యాటకానికి అభివృద్ధి చెందుతున్న గమ్యస్థానంగా మార్చింది. దేశంలోని దక్షిణ భాగంలో, ఆయుర్వేదం అభివృద్ధి చెందింది మరియు మెడికల్ టూరిజానికి బలమైన పునాదిని ఏర్పాటు చేసింది. కాబట్టి, మీరు మీ ఆయుర్వేద సెలవుదినాన్ని మాతో బుక్ చేసుకున్నప్పుడు, దక్షిణ భారతదేశంలోని ఉత్తమ ప్రదేశాలలో మరియు దేశంలోని ఇతర ప్రాంతాలలో అత్యుత్తమ చికిత్సలను చేర్చేలా మేము నిర్ధారిస్తాము.ఆయుర్వేద మసాజ్‌లు మరియు ఔషధాలు పెద్ద సంఖ్యలో మానవ ఆరోగ్య సమస్యలకు నివారణలు మరియు నివారణలను కలిగి ఉంటాయి. దక్షిణ భారతదేశం, ఒడిశా మరియు దేశంలోని ఇతర ప్రాంతాలలోని దాదాపు ప్రతి కేంద్రంలో అందించే కొన్ని సాధారణ ఆయుర్వేద చికిత్సలు అత్యంత ప్రభావవంతమైన పంచకర్మ చికిత్స, ఇది శరీరం, మనస్సు మరియు ఆత్మ యొక్క పునరుజ్జీవనం కోసం ఐదు రకాల వైద్యం విధానాలను కలిగి ఉందిబీ అభయంగ మసాజ్‌బీ శిరోధారబీ శర్వాంగధరబీ శిరోవస్తిబీ కటివస్తిబీ నాస్యంబీ మరియు ఆవిరి స్నానం. వీటితో పాటు, ముఖం మరియు శరీరానికి మాస్క్‌లు చాలా ప్రభావవంతంగా ఉన్నాయని రుజువు చేస్తాయి. ఉత్తమ ఆయుర్వేద టూర్ ప్యాకేజీలు మిమ్మల్ని దాని అగ్ర గమ్యస్థానమైన కేరళకు తీసుకువెళతాయి.

రచయితలకు మనవి

సామాజిక, రాజకీయ అంశాలపై విశ్లేషణాత్మక రచనలు ఆహ్వానిస్తున్నాం. జయంతి, వర్ధంతి ల రచనలకు పంపకండి. సామాజిక దృక్పథంతో, శాస్త్రీయ, తార్కిక దృష్టితో రాసిన రచనలకు ప్రాధాన్యత. మీ రచనలను వర్డ్ యూనీకోడ్, పేజ్ మేకర్ అను 7.0 ఫైల్‌లలో 350 నుండి 400 లపదాలకు మించకుండా ఈమైల్ : prajamantalu@gmail.com కు పంపండి.

ఎడిటర్.

## హనుమకొండ జిల్లా తెలంగాణ జాగృతి అధ్యక్షునిగా మూల రాము గౌడ్



**భీమదేవరపల్లి ఆగస్ట్ 28 (ప్రజామంటలు):**
హనుమకొండ జిల్లా తెలంగాణ జాగృతి సంస్థాగత నిర్వహణలో భాగంగా హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామానికి చెందిన మూల రాము గౌడ్ ను హనుమకొండ జిల్లా జాగృతి అధ్యక్షునిగా నియమించినట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మూల రాము మాట్లాడుతూ%ౌ%. జాగృతి సంస్థ బలోపేతానికి, ఆశయాల సాధనకు, శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. అలాగే తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడటమే జాగృతి ప్రధాన లక్ష్యమని అన్నారు. జాగృతి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా సంస్కృతి, సాంప్రదాయాలను వెలికితీస్తూ బంగారు తెలంగాణే ధ్యేయంగా పని చేస్తామని అన్నారు. తనపై నమ్మకంతో తనను నియమించిన తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు రాము కృతజ్ఞతలు తెలిపారు.

## నోటరీ భూముల క్రమబద్ధీకరణకు అక్టోబర్ 31 వరకు గడువు కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా



**జగిత్యాల ఆగస్ట్ 28 (ప్రజామంటలు):**
గతంలో రిజిస్ట్రేషన్ చేసుకోకుండా కేవలం నోటరీ ద్వారా కొనుగోలు చేసిన పట్టన ప్రాంత వ్యవసాయేతర భూముల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం జీవో ఎంఎస్ నెంబర్ 84: 26.07.2023 ద్వారా వెసులుబాటు కల్పించినందున అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా సూచించారు. నగరపాలక సంస్థ, మున్సిపాలిటీల పరిధిలో నోటరీ భూములు కలిగి ఉన్న వారు మీ-సేవ ద్వారా అక్టోబర్ 31 వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన జీ.ఓ 84 ను అనుసరిస్తూ, 125 గజాల లోపు స్థలం కలిగి ఉన్న వారి నోటరీ ప్లాట్లను ఎలాంటి రుసుము లేకుండా ఉచితంగా రెగ్యులరైజెషన్ చేయడం జరుగుతుందని, 125 గజాలు దాటిన వాటికి ప్రస్తుత సబ్ రిజిస్ట్రార్ మార్కెట్ వ్యాల్యూ ప్రకారం స్టాంప్ డ్యూటీ, రూ. 5 పెనాల్టీ చెల్లించాల్సి ఉంటుందని కలెక్టర్ వివరించారు. మీ-సేవ ద్వారా దరఖాస్తు చేసే సమయంలో నోటరీ డాక్యుమెంట్ తో పాటు ఆ భూమికి సంబంధించిన లింక్ డాక్యూమెంట్లు, ఆస్తి పన్ను, కరెంటు బిల్లు, నీటి పన్ను చెల్లించిన రసీదులు, ఇతర ఆధారాలు ఉంటే వాటిని జత చేయాలని సూచించారు. నోటరీ భూముల క్రమబద్ధీకరణ వల్ల పూర్తి యాజమాన్య హక్కులు లభిస్తాయని, సులభంగా క్రయవిక్రయాలు జరుపుకోవచ్చని, బ్యాంకు ద్వారా రుణాలు పొందే వెసులుబాటు ఉంటుందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని నోటరీ ద్వారా కొనుగోలు చేసిన భూముల క్రమబద్ధీకరణకు అర్హులైన వారందరూ నిర్ణీత గడువు లోపు దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

## మూసివేసిన ముత్యంపేట్ చెక్కర ఫ్యాక్టరీ తెరిపించాలని ముత్యంపెట్ పెద్దమ్మ తల్లికి బోనాలు వేడుకున్న చెన్నమనేని శ్రీనివాస రావు



**మల్లాపూర్ ఆగస్ట్ 28 (ప్రజామంటలు):**
జగిత్యాల జిల్లా, మల్లాపూర్ మండలం, ముత్యంపెట్ లోని మూసివేసిన నిజాం షుగర్ ఫ్యాక్టరీ ని తెరిపించాలని గత ఏడాది ఇదే రోజు వేలాది మంది చెరుకు రైతులతో పెద్దెత్తున యాటలు కోసి బోనాలు తీసిన విషయం తెలిసిందే. అయితే సరిగ్గా ఈరోజుకు సంవత్సరం గడుస్తున్న ప్రభుత్వం రైతుల న్యాయమైన డిమాండ్లను పట్టించుకోకపోవడం రైతులను విస్మరించడం జరిగింది. అయితే చక్కెర ఫ్యాక్టరీ తెరిపించేంత వరకు ప్రతి యేటా సతీ సమేతంగా పెద్దమ్మ తల్లికి బోనాలు తీస్తానని మొక్కుకున్న సిఎస్ఆర్ ఫౌండేషన్ అధినేత చెన్నమనేని శ్రీనివాస రావు ఈరోజు రైతులతో కలిసి యాటలు కోసి బోనాలు తీసి అమ్మ వారికి పట్టువస్త్రాలు సమర్పించారు ఈ సందర్భంగా సిఎస్ఆర్ విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ.... ప్రస్తుత బిఆర్ఎస్ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు 100 రోజుల్లో చక్కెర ఫ్యాక్టరీ తెరిపించకపోతే అదే గేట్ కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంటానని నమ్మించి రైతుల ఓట్లను దండుకుని గెలిచి ఏండ్లు గడుస్తున్న ఆత్మహత్య సంగతి పక్కన పెడితే ఇప్పటికీ కనీసం రైతుల పక్షాన చట్ట సభల్లో చక్కెర ఫ్యాక్టరీ గురించి మాట్లాడిన పాపాన పోలేదు. అదే విధంగా ఎన్నికల ముందు ప్రచారం లో బాగంగా బీజేపీ ఎంపీ అరవింద్ తనను గెలిపిస్తే మూసివేయబడ్డ చక్కెర ఫ్యాక్టరీనీ తెరిపిస్తానని అవసరమైతే తన సొంత ఖర్చులతోనైనా తెరిపించి రైతులకు న్యాయం చేస్తానని మాటిచ్చి చెరుకు రైతులను మోసగించాడని, అదేవిధంగా కాంగ్రెస్ నాయకులు చెరుకు రైతులను ఏకీకృతం కాకుండా అడ్డుకుంటూ మొక్కుబడి పాదయాత్రలు చేస్తున్నారని రైతులను మోసగించిన పార్టీలను రైతులు క్షమించరని రానున్న ఎన్నికల్లో మళ్లీ ఓట్ల కోసం ఏ మొహం పెట్టుకొని రైతుల దగ్గరికి వస్తారని అన్నారు. చక్కెర ఫ్యాక్టరీ తెరిచేంత వరకు రైతు ఉద్యమం ఆగదని ఈ ఎన్నికల్లో మాటిచ్చి తప్పిన వాళ్లకు తప్పకుండా బుద్ధి చెప్తారని ఆయన అన్నారు. నేను బ్రతికి ఉన్నంత వరకు పెద్దమ్మ తల్లికి బోనాలు తీస్తానని అన్నారు.

# నైపుణ్యాలు కలిగిన క్రీడాకారులను జాతీయస్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది





**జగిత్యాల ఆగస్ట్ 28 (ప్రజామంటలు):**
క్రీడాకారుల్లో ఉన్న నైపుణ్యాలను వెలికి తీసి ప్రతిభావంతులైన క్రీడాకారులుగా తయారుచేసి గ్రామస్థాయి జిల్లాస్థాయి నుండే కాకుండా రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయడంతో పాటు క్రీడాకారులను ప్రోత్సహిస్తుందని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా పేర్కొన్నారు. సోమవారం చలో మైదాన్ జాతీయ క్రీడల దినోత్సవం పురస్కరించుకొని జగిత్యాల జిల్లా పాత బస్టాండ్ గొల్లపల్లి రోడ్డు ఏరియాలో గల వివేకానంద మినీ స్టేడియంలో క్రీడా అవగాహన సభ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్, జిల్లా యువజన క్రీడల నిర్వహణ అధికారి సంబంధిత ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... విద్యార్థినీ విద్యార్థులు చదువుల పట్ల ఎంత శ్రద్ధ చూపిస్తారో క్రీడలలో కూడా అంతే ఆసక్తిని కనబరిచి మానసిక శారీరక ఆరోగ్య దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. అత్యధిక జనాభా గల భారతదేశం క్రీడాకారులు మెడల్స్ సాధించడంలో ఇతర దేశాలకు పోటీపడాలన్నారు. మన కెరియర్ ను దిశా నిర్దేశం చేసేవి చదువుతోపాటు క్రీడలు కూడా ఒక భాగమేనని చెప్పారు. 383 గ్రామపంచాయతీలు ఉన్నాయని ప్రతి మున్సిపాలిటీలో గ్రామపంచాయతీలో క్రీడా ప్రాంగణాలు ఉన్నవని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు యువత కళాశాలలో ఏ రంగంలో జిజ్ఞాసను మక్కువను పరిగణలోకి తీసుకొని క్రీడాకారులుగా తీర్చిదిద్దే బాధ్యత వ్యాయామ ఉపాధ్యాయులు ప్రిన్సిపల్స్ దేనని వివరించారు. క్రీడలలో మహిళా క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొనే విధంగా వారిని ప్రోత్సహించాలని అన్నారు. డిస్టిక్ ఎలక్షన్ ఆఫీసర్ స్వీప్ నోడల్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ చెప్పిన విధంగా యువత ఓటరుగా ఎన్రోల్మెంట్ చేసుకోవడానికి ముందుకు రావాలని ప్రస్తుత వాటర్ జాబితా పరిశీలించినట్లయితే యువ ఓటర్స్ నమోదు చాలా ముఖ్యమైనదని చెప్పారు. స్థానిక ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మాట్లాడుతూ.... పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో కెసిఆర్ ముఖ్యమంత్రి అవ్వడం వలన యువతకు ఆలోచించి క్రీడలను ప్రోత్సహించే దిశగా ఇవన్నీ చేయడం శుభపరిణామం అని అన్నారు. జగిత్యాల జిల్లాలో 131 క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసి క్రీడలను ప్రోత్సహించే దిశగా ప్రభుత్వ పాఠశాలలకు పీఈటీలకు టీచర్స్ కు కొంత సపోర్టుగా 10,000 రూపాయలు మంజూరు చేస్తున్నారని చెప్పారు. వివిధ క్రీడా సామాగ్రి బ్యాట్మెంటన్, క్రికెట్, వాలీబాల్ సామాగ్రి అందించామన్నారు. బాల్య దశ నుంచి క్రీడలలో తనకు ఎక్కువ మక్కువ ఉండేదని నేషనల్ అథ్లెటిక్స్ లో కూడా పాల్గొనడం జరిగిందన్నారు. యువత క్రీడలలో ప్రతిభ కనబరిచి క్రీడాకారులకు నిలయం జగిత్యాల జిల్లా అనే రీతిలో ప్రతిభ కనపరచాలని కొనియాడారు. అనంతరం స్వీప్ కార్యక్రమం గురించి యువతకు అవగాహన కల్పిస్తూ ఉత్తమ క్రీడాకారులను శాలువాలతో శాసనసభ్యులు జిల్లా కలెక్టర్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి డాక్టర్ రవి అన్ని పాఠశాలల కళాశాలల ప్రిన్సిపల్స్ వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలపై ఎమ్మెల్యేల జోక్యం ఏమిటి


**- బిజెపి ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి**


**- కలెక్టర్ ఆఫీస్ ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ డా. బోగ శ్రావణి ప్రభుత్వ పథకాలపై ఎమ్మెల్యేల జోక్యం ఏమిటి**



**జగిత్యాల ఆగస్ట్ 28 (ప్రజామంటలు):**
ప్రభుత్వ పథకాలను ప్రజలకు ఎందుకు అందనివ్వడం లేదు. గృహలక్ష్మి పథకం ద్వారా మూడు లక్షలు ఇస్తా అన్నారు. ఇప్పటివరకు ఎంతమందికి ఇచ్చారు. మోసపూరిత టిఆర్ఎస్ విధానాలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు. ఈ సందర్భంగా పైడిపల్లి సత్యనారాయణ రావు మాట్లాడుతూ.... కెసిఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారం కోసం కొట్లాడుతున్న పార్టీలను ప్రశ్నించే గొంతుకలను అణగదొక్కే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు అధికార పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు మాత్రమే అందుతున్నాయని నిబంధనలకు విరుద్ధంగా అధికారులు అధికార పార్టీ నాయకులకు వత్తాసు పలుకుతున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బోగ శ్రావణి మాట్లాడుతూ.... డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాం అన్నారు మరి ఇప్పటివరకు ఎన్ని ఇల్లు పంచారు. జగిత్యాల పట్టణంలో అత్యధికంగా నిర్మించారు కదా ఇప్పటికే 16000 అప్లికేషన్లు వచ్చాయి మరి ఇప్పటికీ ఎంతమందికి ఇచ్చారు. అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు గృహలక్ష్మి డబుల్ బెడ్రూం ఇల్లు బీసీ బందు మరియు దళిత బంధు వంటి పథకాలు అందని ద్రాక్షగా మారాయన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి అర్హులైన నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలి లేని ఎడల భారతీయ జనతా పార్టీ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్ కుమార్, డాక్టర్ జె ఎన్ వెంకట్, సాంబారి ప్రభాకర్, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్స్ డాక్టర్ శైలేందర్ రెడ్డి, పడాల తిరుపతి, జగిత్యాల అసెంబ్లీ కన్వీనర్ మదన్మోహన్, కోరుట్ల అసెంబ్లీ కన్వీనర్ సుఖేందర్, ధర్మపురి అసెంబ్లీ కన్వీనర్ కస్తూరి సత్యం, జిల్లా ప్రధాన కార్యదర్శి రాగిల్ల సత్యనారాయణ, బిజెపి నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి, సునీతాదేవి పట్టణ మరియు రూరల్ మండల అధ్యక్షులు, వివిధ మోర్చాల అధ్యక్షులు మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ అఫ్ కోరుట్ల కోటి నవ దుర్గ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య చికిత్స శిబిరం





**కోరుట్ల ఆగస్ట్ 28 (ప్రజామంటలు):**
మహిళా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్ మంచాల జగన్ సహాయ సహకారాలతో రేకుర్తీ కంటి ఆసుపత్రి చైర్మన్ వైస్ చైర్మన్ లు అయిన లయన్ కొండా వేణు మూర్తి మరియు లయన్ చిదుర సురేష్ ల సహాకారంతో రేకుర్తి వైద్యులచే మారుమూల గ్రామమైన ఈదుల లింగంపేట్, భీమారం మండలంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఇట్టి క్యాంప్ లో 75 మందికి కంటి పరీక్షలు నిర్వహించి వారిలో ఆపరేషన్ కు అవసరమైన 35 మందిని గుర్తించి వారికి కాటరాక్ట్ సర్జరీ చేయుటకు రేకుర్తీ హాస్పిటల్ కు క్లబ్ స్వంత బస్సులో రెకుర్తీ ఆసుపత్రికి తీసుకు వెళ్ళడం జరిగింది. ఇట్టి కార్యక్రమాన్ని స్థానిక గ్రామ సర్పంచ్ వంగా వెంకటేశం ప్రారంభించారు. వారు మాట్లాడుతూ.... మారుమూల గ్రామాల్లో కూడా లయన్స్ క్లబ్ సేవలు అందించడం చాలా గొప్ప విషయం అని అభినందించారు. ఇట్టి కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు వనపర్తి రమ్య, కుందారపు ప్రేమలత, ట్రేసరెర్ కొండబత్తిని రాధిక, జిల్లా కో ఆర్డినేటర్ మంచాల జగన్, స్థానిక ఎంపీటీసీ దొంతి శ్రీనివాస్, కార్యదర్శి కట్కం పుష్పలత, ఉప సర్పంచ్ ఎల్లాల గంగారెడ్డి, కారోబార్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే తను పుట్టి పెరిగిన ఊరు ఈదుల లింగంపేట్ గ్రామంలో లయన్ మంచాల జగన్ మరియు వారి లయన్ మంచాల రోజా రమణి
దంపతులు కలసి స్థానిక ప్రభుత్వ ప్రైమరీ స్కూల్ కు పాఠశాల విద్యార్థుల అవసరాల దృష్ట్యా సుమారు 12 వేల రూపాయల విలువ గల ఒక ప్రింటర్ బహూకరించారు. ఈ కార్యక్రమంలో మహిళా లయన్స్ క్లబ్ నాయకులతో పాటుగా లయన్స్ క్లబ్ ఆఫ్ కొరట్ల అధ్యక్ష కార్యదర్శులు వనపర్తి చంద్ర మోహన్, కుందారపు మహేందర్, ట్రేసరర్ కొండబత్తిని కృష్ణ ప్రసాద్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గుండంపల్లిలో అక్రమంగా నిర్మిస్తున్న సెల్ టవర్ సెల్ టవర్ కు వ్యతిరేకంగా స్థానికుల ధర్నా



**మల్లాపూర్ ఆగస్ట్ 28 (ప్రజామంటలు):**
గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు,యువకులు, విద్యార్థులు ఆందోళన చేపట్టారు. మల్లాపూర్ మండలం గుండంపల్లి గ్రామంలో గత రెండు సంవత్సారాలుగా సేల్ టవర్ నిర్మాణం వద్దు అని పిర్యాదులు చేస్తున్న పట్టని అధికారులు ఊరికి అథి సమీపంలో స్కూల్ కి పక్కన నిర్మాణ పనులు వద్దు అని గ్రామ ప్రజలు పలుమార్లు పిర్యాదు చేశారు పంచాయతీ కార్యదర్శి కి అదే విధంగా మండలంలో ఎంపిడిఓ కి, తహశీల్దార్ కి , డిఎస్పి కి , సబ్ కలెక్టర్ కి వినతి పత్రాలు అందజేశారు. అలాగే ప్రజావాణిలో కూడా పిర్యాదు చేశారు అయిన పనులు ప్రారంభించారు. అది గమనించిన స్థానికులు శాంతియుతంగా స్కూల్ పిల్లలు గ్రామ ప్రజలు ధర్నా నిర్వహించారు. అక్కడి స్థానికులు మాట్లాడుతూ.... మా ఇండ్లకు మధ్యలో మండల పరిషత్, జిల్లా పరిషత్ పాఠశాలలు పక్కనే ఉన్నాది విద్యార్థులు దాదాపు 300 మంది ఉన్నారు కావున వద్దు అని పనిని ఆపాలి అన్నారు గ్రామ సర్పంచ్ మల్లు సంతోష్ మాట్లాడుతూ ఇప్పటికే రెండు సార్లు గ్రామ సభలో వద్దు అని తీర్మానించి నోటీస్ ఇచ్చాము మా దగ్గర నుండి ఎటువంటి అనుమతి లేదు అయిన వారు అడిషనల్ కలెక్టర్ నుండి అనుమతి రైట్ టు యూజ్ ద్వారా తీసుకున్నాము. ఫీల్డ్ వెరిఫికేషన్ లో పంచాయతీ కార్యదర్శి ప్రజల అసమ్మతిని తెలియజేయలేదు అని అందుకే వారు ఏమైనా పిర్యాదులు ఉంటే మేము పరిగణలోకి తీసుకుని మారుస్తాము అన్నారు. ఇప్పుడు గ్రామ ప్రజలు, సర్పంచ్, యువకులు, విద్యార్థులు అందరూ కలిసి దానిని ఆపాలి అని శాంతి యుత ధర్నా నిర్వహించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సేల్ టవర్ నిర్మాణం ఆపాలి లేని పక్షంలో మా ఆందోళన ఇలాగే కొనసాగిస్తాము అని స్థానిక యువత అన్నారు.

## వుడ్ కార్పెంటర్ అసోసియేషన్ ప్రమాణస్వీకారం



**మెట్ పల్లి ఆగస్ట్ 28 (ప్రజామంటలు):**
మెట్ పల్లి వుడ్ కార్పెంటర్ అసోసియేషన్ పాలక వర్గం ప్రమాణస్వీకార మహోత్సవం కార్యక్రమం ఘనంగా జరిగింది. నూతనంగా అధ్యక్షులు శ%శీ%బోజీ శ్రీధరచారి, క్యాషియర్ దాము, కార్యదర్శి గోవిందరాల స్వామి అధ్యక్షులు పులిమామిడి చంద్రయ్య నూనెగోవర్ధన్ వానత డుపుల నర్సయ్య ను మరియు నూతన సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. పాలక వర్గాన్ని ఘనంగా సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో మనుమయ సంఘం అధ్యక్షులు పులిమామిడి చంద్రయ్య గన్నరపు గంగాధర్ నూనె గోవర్ధన్ సుద్దాల హన్మాండ్లు గద్దె రాజేందర్ మారుతీ దాము రాజు విట్టల్ లక్ష్మిరాజాం శ్రీను బొమ్మెన చిన్నయ్య గంగాధర్ దేవయ్య చూతహరి రవీందర్, లక్కకుల సద్గురు వెంకన్న, కొండ మురళి, గంగారాం, రమేష్, శంకర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నిశాంత్ కార్తికేయ



**కోరుట్ల ఆగస్ట్ 28 (ప్రజామంటలు):**
కోరుట్ల మండలం నాగుల పేట గ్రామంలో ఐదవ రోజు పల్లెబాటలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ ఓట్లు అభ్యర్థిస్తున్న బిఎస్పి ఎమ్మెల్యే అభ్యర్థి నిశాంత్ కార్తికేయ నిశాంత్ కార్తికేయ మాట్లాడుతూ.... ఓటుకు నోటుని సమాజం తిరస్కరించాలని అప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుంది అని మరియు ఓటుకు ఉన్న విలువని ప్రజలకు వివరించి వారిని చైతన్యవంతులుగా బిసి నిజమైన ప్రజా నాయకుడిని ఎన్నుకొనె విధంగా వారిని అభ్యర్థించడమే ఈ పల్లెబాట ముఖ్య ఉద్దేశం 90 శాతం ఉన్న బహుజనులు 10 శాతం ఉన్న అగ్రవర్ణాలకు చెందిన వారు రాజ్యాన్ని ఏలుతున్నారని అన్నారు. అగ్రవర్ణాలకు సంబంధించిన వారికి దేహి అనడం ఎంతవరకు సమంజసం దీన్ని కోరుట్ల నియోజకవర్గ ప్రజలు ఆలోచన చేసి ఇప్పటికైనా కళ్లు తెరిచి ఒక బీసీ బిడ్డగా అణవారిన వర్గాల బిడ్డగా బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నేను ముందుకు వస్తున్నాను పెద్ద మనసుతో నన్ను ఆశీర్వదించి మీ అమూల్యమైన ఓటు ఏనుగు గుర్తుకు వేసి అసెంబ్లీకి పంపించవలసిందిగా కోరుచున్నా. కోరుట్ల నియోజకవర్గ యువ నాయకుడు నిశాంత్ కార్తికేయ పల్లె బాటలో నిశాంత్ కార్తికేయ తో పాటు కోరుట్ల మండల అధ్యక్షుడు మారంపల్లి శ్రీధర్, ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షుడు బొబ్బిలి కిషోర్, మల్లాపూర్ మండల అధ్యక్షుడు బోడ ప్రశాంత్, కోరుట్ల నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి శనిగార ప్రశాంత్, సెక్టార్ కమిటీ అధ్యక్షుడు తలారి నవీన్, తల్వార్ ప్రేమ్, స్వేరో ఇంచార్జ్ బోడా ఆకాష్, బీఎస్పీ కోరుట్ల పట్టణ అధ్యక్షుడు తాళ్లపల్లి కృష్ణ, ప్రధాన కార్యదర్శి బుల్లి అక్షయ్, నల్ల అచ్యుత్, బోయిని తిరుమలేష్, ఉదయ్, అజయ్ మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొండగట్టు అభివృద్ధి పనులు వెంటనే ప్రారంభించాలి హిందూ వాహిని డిమాండ్



**జగిత్యాల ఆగస్ట్ 28 (ప్రజామంటలు):**
ప్రభుత్వం కొండగట్టుకు 600 కోట్లు కేటాయించడం జరిగింది. ఇప్పటికి పనులు మొదలు కాలేవు. ఇప్పటివరకు కొండగట్టులో ఏలాంటి అభివృద్ధి కార్యక్రమాలు జరగడం లేదు. అక్కడి అభివృద్ధి పనులు వెంటనే మొదలు పెట్టాలి అనీ పర్యాటకులకు 100 వసతి గృహాలు, మూత్రశాల కోనేరు అభివృద్ధి సేద తీర్చుకోవడానికి మంచినీటి సదుపాయం, ఇవి అన్ని కూడా కావలిసిన అవసరం వుంది. మీరు పనులు అన్ని త్వరగా పూర్తి చేయాలనీ కోరుకుంటూ తెలంగాణ లోనే అతి పవిత్రమైన పుణ్యక్షేత్రం కొండగట్టును వేంటనే అభివృద్ధి చేయాలి అనీ ప్రజావాణిలో జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ కు హిందూ వాహిని ఆధ్వర్యంలో వినతి ఇవ్వడం జరిగింది. వేముల సంతోష్ తో బండారి మనోజు, బోగే సాయి, కోడిపల్లి విష్ణు, హిందూ వాహిని కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జ్యోతి హైస్కూల్ లో ఓనం పండగ



**జగిత్యాల ఆగస్ట్ 28 (ప్రజామంటలు)**
పట్టణం లోని జ్యోతి హై స్కూల్ ఐఐటి అకాడమీలో దక్షిణ భారతదేశ రాష్ట్రమైన కేరళలో అతిపెద్ద పండుగ అయిన “ఓనం పండుగ “ వేడుకలు ముందస్తుగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ బియ్యాల హారి చరణ్ రావు మాట్లడుతూ.... “ఓణం ఆధునిక కాలంలో కూడా ఇంకా జరుపుకొనే ఒక ప్రాచీన పండుగ. ఓణం దక్షిణ భారతదేశ రాష్ట్రమైన కేరళలో అతిపెద్ద పండుగ. ఇది మలయాళీ కాలగణనములో మొదటి నెల అయిన చింగంలో (ఆగష్టు%--%సెప్టెంబర్) వస్తుంది. ఈ పండుగ మహాబలి ఆ ప్రాంతమునకు తిరిగి రావటాన్ని సూచిస్తుంది. శ్రవణా నక్షత్రమును మలయాళమున “తిరువోణము” అంటారు. ఈ పండుగ పది రోజుల పాటు కొనసాగుతుంది. ఇది కేరళ యొక్క ఆచారములు, సంప్రదాయములు వంటి అనేక అంశములతో ముడిపడి ఉంది అని అన్నారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ సారి కూడా కేరళ ఉపాధ్యాయుల మధ్య అత్యంత వైభవంగా గా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల డైరెక్టర్లు బియ్యాల హరి చరణ్ రావు, శ్రీధర్ రావు, మౌనిక రావు, అజిత, కేరళ ఉపాధ్యాయులు మోలీ బిజూ, రాజేష్, అనురాజ్ , మొబిన్ జోసెఫ్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## కార్డియాలజీ ఆసుపత్రి నిర్మాణానికి భూమిపూజ



**కోరుట్ల రూరల్ ఆగస్ట్ 28 (ప్రజామంటలు):**
కల్లూరు గ్రామ శివారులోని ప్రెస్టేజ్ పార్క్ వెంచర్ లో నూతనంగా నిర్మిస్తున్న కార్డియాలజీ ఆసుపత్రి మరియు సిబిఎస్ఈ స్కూల్ ఇంకా ఇగ్లూ థియేటర్ మరియు అతి పెద్ద షాపింగ్ మాల్ ల కార్యక్రమానికి విచ్చేసి కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు భూమి పూజ నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ఇట్టి ఆసుపత్రి నిర్మాణంతో చుట్టుపక్కల సుమారు 60 నుండి 70 గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించవచ్చునని, అలాగే సిబిఎస్ఈ స్కూల్ నిర్మాణంతో కోరుట్ల , మెట్ పల్లి మరియు పరిసర గ్రామాల పిల్లలకు చాలా నాణ్యమైన విద్యను అందిచవచ్చునని తెలిపారు. అలాగే ఇక్కడి వెంచర్ లో వినోదం కొరకు ఇగ్లూ థియేటర్ మరియు అందరికీ అందుబాటులో అతిపెద్ద షాపింగ్ మాల్స్ నిర్మాణంతో ఇక్కడి ప్రజలకు చాలా సౌకర్యంగా ఉంటుందని, ఇంత మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో, మంచి క్వాలిటీతో నాణ్యమైన ధరలతో ఇండ్లు నిర్మించి ఇస్తున్న ప్రెస్టేజ్ పార్క్ వెంచర్ యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ఇట్టి కార్యక్రమంలో స్థానిక కల్లూరు సర్పంచ్ వనతడుపుల అంజయ్య, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు చీటీ వెంకట్రావు, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షులు, మాదాపూర్ సర్పంచ్ దారిశెట్టి రాజేశ్, ఎంపిపి తోట నారాయణ, టి ఆర్ ఎస్ కోరుట్ల పట్టణ అధ్యక్షులు అన్నం అనీల్ , స్థానిక ఎంపిటిసి లతా రమేశ్ , ఉపసర్పంచ్ రాకేష్, వార్డు సభ్యులు గంగాధర్ మరియు పట్టణ ప్రముఖులు స్థానిక ప్రెస్టేజ్ పార్క్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



హైదరాబాదు నుండి జిల్లా కలెక్టర్లతో వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు తీరుపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి పాల్గొన్న కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా


## సోమన్న గుట్ట ఘాట్ రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి కొప్పుల, ఎమ్మెల్యే కల్వకుంట్ల, జడ్పీ చైర్మన్



**మల్లాపూర్ ఆగస్టు 28 (ప్రజామంటలు):**
జగిత్యాల జిల్లా జడ్పీ చైర్మన్ దావ వసంత సురేష్, కోరుట్ల నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మల్లాపూర్ మండల కేంద్రంలోని ఒడ్డెర కాలనీలో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి రెండు కోట్ల ఇరవై లక్షల రూపాయలతో మల్లాపూర్ ప్రజల చిరకాల కోరికగా ఉన్న ఘాట్ రోడ్ నిర్మాణనికి పదికోట్ల రూపాయలతో ఘాట్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శివరాత్రి రోజున తప్పకుండా సోమన్న పైకి భక్తిశ్రద్ధలతో వస్తానని అదేవిధంగా నియోజకవర్గంలో గల అన్ని బ్రిడ్జిలు మరియు రోడ్డులు నిర్మాణం పూర్తి చేశామని కోరుట్ల నుండి ఎటు పోయిన డబుల్ రోడ్డులు చేశామని మల్లాపూర్ మోడల్ స్కూల్ దారికి కూడా నిధులు మంజూరయ్యాయని త్వరలో దాన్ని కూడా ప్రారంభిస్తాము మన తెలంగాణలో కేసీఆర్ రాకముందు తెలంగాణ కెసిఆర్ వచ్చినంక తెలంగాణని చూస్తున్నమని తెలంగాణాలో ప్రతి ఇంటికి ఏదో ఒక రూపంలో లబ్ధి పొందుతున్నారని అడగకముందే అన్నలా అన్ని చేస్తున్న ఘనత కేసీఆర్ దని దేశంలో ఎక్కడా లేనటువంటి సంక్షేమ పథకాలు రైతు బీమా, రైతుబంధు, కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్, బీసీ బందు, దళిత బంధు లాంటి గొప్ప పథకాలు నిర్వహిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణని కాంగ్రెస్ బిజెపి రాష్ట్రాలు పరిపాలిస్తున్న గ్రామాల్లో ఎక్కడ కూడా సరైన రోడ్లు కనీస వసతులు కూడా లేవు కరోనా టైంలో సంజయ్ ఎంతోమందికి ఏదో రకంగా హెల్ప్ చేశారని 20 సంవత్సరాల నిండిన విద్యార్థిని విద్యార్థులకు ఉచిత వ్యాక్సిన్ తో పాటు కరోనా కష్టకాలంలో ప్రతి కరోనా వచ్చిన పేషెంట్ల దగ్గరికి వెళ్లి మనోధైర్యాన్ని ఇచ్చారని ఇప్పుడు ఎలక్షన్ల కోసం వస్తున్న బీజేపీ, కాంగ్రెస్ నాయకులు కరోనాకాలంలో ఎటు వెళ్లారని విమర్శించారు అంతేకాకుండా ఇప్పుడు ఎలక్షన్లో ఉంటే వస్తున్నారని పేర్కొన్నారు 25 ఏళ్ల రాజకీయంలో నేను ఎమ్మెల్యేగా రెండుసార్లు ఓడిపోయిన ప్రజల వెంటే ఉన్నానని ఏప్పుడు కూడా ఆధైర్య పడలేదని పేర్కొన్నారు కష్టమైనా,సుఖమైన నా మీద నమ్మకంతో 25 సంవత్సరాల నుండి నా వెంటే ఉంటున్న కార్యకర్తలు నన్ను నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించారని అదేవిధంగా ఇప్పుడు సంజయ్ ని కూడా ఆశీర్వదిస్తారని ఆశభావం వ్యక్తం చేశారు ఎమ్మెల్యేగా సంజయ్ గెలిచిన అనాధికారంగా ఐనా ప్రజల్లో ఉంటానని పేర్కొన్నారు ఇప్పుడు ఘాట్ రోడ్ నిర్మాణానికి 30 కోట్లు కాగా ప్రస్తుతం 10 కోట్ల నిధులు విడుదల చేశామని సంజయ్ ఎమ్మెల్యేగా గెలిచినాక తిరిగి ఒక సంవత్సరం లోపల రోడ్డును పూర్తి చేసి సంజయ్ చేతుల మీదుగా ప్రారంభిస్తామని పేర్కొన్నారు. అంతేకాకుండా మల్లాపూర్ మండల కేంద్రంలో సెంటర్ లైట్ మరియు డివైడర్లు తప్పకుండా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు జగిత్యాల జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు చీటీ వెంకట్రావు, మల్లాపూర్ మండల జడ్పీటిసి సందిరెడ్డి శ్రీనివాస్, మల్లాపూర్ ఎంపీపీ కాటిపెళ్ళి సరోజన-ఆదిరెడ్డి మల్లాపూర్ మండల బీఆర్ఎస్ అధ్యక్షులు తోట శ్రీనివాస్ మరియు కోరుట్ల నియోజకవర్గ ఆయా మండలాల అధ్యకక్షులు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, వైస్ ఎంపీలు, సర్పంచులు, ఉప సర్పంచ్లు, ఎంపీటీసీలు, అధికారులు, ప్రెస్ మిత్రులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చిటకోడూరు సర్పంచ్ దీపక్ రెడ్డి పై నాన్ బెయిలబుల్ కేసు రిజిస్టర్ చేయాలి





**జనగామ ఆగస్ట్ 28 (ప్రజామంటలు):**
జనగామ మండలం చీటకోడూరు గ్రామం సర్పంచ్ అధికార బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొత్త దీపక్ రెడ్డి పై తాటి చెట్లు కూల్చి వేసినందుకు తక్షణం నాన్ బయిలబుల్ కేసులు రిజిస్టర్ చేసి కూల్చివేతకు ఉపయోగించిన హిటర్చిని సీజ్ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కల్లు గీత కార్మిక రాష్ట్ర కార్యదర్శి బూడిది గోపి, జిల్లా కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జనగామ జిల్లా చీటకోడూరు గ్రామంలో సర్వేనెంబర్ 40 ప్రభుత్వ భూమిలో తాటి చెట్లు ఉన్నాయని ఈ భూమిని గత కొంతకాలంగా కల్లుగీత కార్మికులకు కేటాయించాలని గీతలు ప్రభుత్వాన్ని అధికారులను కోరుతూ వస్తున్నారు. ఈ క్రమంలో ఆభూమిపై కన్నేసిన చీటకోడూరు గ్రామ సర్పంచ్ బిఆర్ఎస్ నాయకులు కొత్త దీపక్ రెడ్డి కల్లు పారుతున్న తాటి చెట్లను గతంలో కొన్ని తీసివేయడం జరిగిందని, తనకున్న రాజకీయ పలుకుబడిని ఉపయోగించుకుని గీత కార్మికుల్ని భయాందోళన గురి చేస్తున్నాడని, చిట కొడుర్ గ్రామ గీతలు బాల్నే ఉమాపతి రావుల రఘు రావుల శ్రీనివాస్ ప్రవీణ్ బాల్నె శ్రీనివాస్ కల్లుగీత కార్మిక సంఘం నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. సోమవారం కల్లు పారుతున్న 8 తాటి చెట్లను గీత కార్మికులు ఉదయం పూట ఎవరు లేని సమయంలో వెంకటరెడ్డికి సంబంధించిన హిటర్చి తీసుకువచ్చి తాడిచెట్లు కూల్చివేశారని, వృత్తిని కోల్పోయిన గీత కార్మికులు ఆందోళన చెందుతున్న పరిస్థితి ఉన్నదని, ఈవిషయమై జిల్లా కలెక్టర్ ఎక్సైజ్ సూపర్డెంట్ తక్షణం హిటార్చిని స్వాధీన పరుచుకుని సీజ్ చేసి చీటకొండూరు గ్రామ సర్పంచ్ పై చట్టప్రకారం కేసులు రిజిస్టర్ చేసి జైలుకు పంపాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా ఉండాలంటే జిల్లా అధికార యంత్రాంగం రాజకీయా ఒత్తిళ్లకు తలగకుండా కఠినంగా వ్యవహరించాలని సూచించారు. మంగళవారం ఉదయం ఘటన స్థలాన్ని సందర్శించి గీత కార్మికులకు న్యాయం జరిగేంత వరకు దోషులను శిక్షించే వరకు ఆందోళన చేపడతామని వారు తెలిపారు.

## ఎన్నికల హామీలు నెరవేర్చలేదంటూ తహాసీల్దార్ కు ఫిర్యాదు కేసీఆర్ పై కంప్లైంట్ ఇచ్చిన టీడీపీ నేతలు



**సికింద్రాబాద్ ఆగస్ట్ 28 (ప్రజామంటలు):**
ఎన్నికల్లో వివిద సందర్భాల్లో రాష్ట్ర ప్రజలకు అనేక హామీలిచ్చిన సీఎం కేసీఆర్ తర్వాత వాటిని గాలికొదిలేశారని పేర్కొంటూ సికింద్రాబాద్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ వల్లారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాయకులు సోమవారం ముషీరాబాద్ తహాసీల్దార్ కు ఫిర్యాదు చేశారు. ఆయా ఎన్నికల సభలల్లో, ప్రత్యేక సందర్భాల్లో సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ నాయకులు ఎన్నో హామీలిచ్చి , అధికారంలోకి వచ్చారని, కాని ఇంత వరకు వాటిని అమలు చేయలేదని టీడీపీ నాయకులు తహాసీల్దార్ కు వినతిపత్రం అందచేశారు. రాష్ట్ర ప్రజలను దారుణంగా మోసం చేశారని వారు ఆరోపించారు. డబుల్ బెడ్రూం ఇండ్లు, దళితులకు 3 ఎకరాల భూమి, గిరిజనులకు, బీసీలకు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలిచ్చి, అధికారంలోకి వచ్చాకా మరిచిపోయారని అన్నారు. నాయకులు ప్రవీణ్ కుమార్, విజయ్, వినోద్, శ్రీను, వెంకటస్వామి, రాజు పాల్గొన్నారు.

## బషీర్ బాగ్ విద్యుత్ పోరాట అమర వీరుల ఆశయాలను కొనసాగించాలి




**జనగామ ఆగస్టు 28 (ప్రజామంటలు):**
విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ ఛలో అసెంబ్లీ కార్యక్రమంలో భాగంగా జరిగిన బషీర్ బాగులో 2000 సంవత్సరంలో పోలీసులు జరిపిన కాల్పుల్లో ముగ్గురు యువకులు మరణించి నేటికీ 23 సంవత్సరాలు.వారి మరణం గత కొంతకాలంగా విద్యుత్ చార్జీల పెంపు జోలికి పోకుండా కొనసాగి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత బిఆర్ఎస్ పార్టీ బరి తెగించి పెంచిన విద్యుత్ చార్జీల పెంపును మరో విద్యుత్ పోరాటం కొనసాగించి బాలస్వామి, విష్ణు వర్ధన్ రెడ్డి, రామకృష్ణ లకు నిజమైన నివాళి అర్పించాలని మాజీ ఎమ్మెల్యే సి.హెచ్. రాజారెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల శ్రీనివాస్, మంగళంపల్లి జనార్ధన్, సొప్పరి సోమయ్య, మోతే శ్రీశైలం, నాగరాజు, గుర్రం మధు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.

## కరాటే లో బెల్టులు సాధించిన మెట్ పల్లి విద్యార్థులు



**మెట్ పల్లి ఆగస్ట్ 28 (ప్రజామంటలు):**
జె.కె.ఎ.ఐ షోటోకాన్ కరాటే అసోసియేషన్ జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండల ప్రధాన శిక్షకులు పి. వంశినాయుడు ఆధ్వర్యంలో బెల్ట్, ప్రశంసా పత్రాల ప్రధానోత్సవ కార్యక్రమం మెట్ పల్లి కుబ్సింగ్ కుంట పార్క్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన శిక్షకులు ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా కరాటే విద్యార్థులకు బెల్టులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. కరాటేలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన కరాటే విద్యార్థులకూ మెరిట్ విభాగములో గెలుపొందిన విద్యార్థులకు పథకాలు అందజేసారు. ఇలాంటి కరాటే విద్యలు విద్యార్థుల వ్యక్తిత్వ, శారీరిక మానసిక వికాసానికి ఎంతో ఉపయోగ పడుతుందనీ, విద్యార్థులు, యువత ఆసక్తితో ఈ విద్యను నేర్చుకోవాలని జిల్లా ప్రధాన శిక్షకులు ప్రవీణ్ కుమార్ మాస్టర్ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన శిక్షకులు మాస్టర్ ప్రవీణ్ కుమార్, మండల ప్రధాన శిక్షకులు పి. వంశినాయుడు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి
### - పిఆర్సి కమిషన్ ఏర్పాటు చేయాలి
### - పదోన్నతుల కోడ్సు అమలు చేయాలి



**కోరుట్ల ఆగస్ట్ 28 (ప్రజామంటలు):**
తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్(టీపీటీఎఫ్) కోరుట్ల మండల శాఖ డిమాండ్. కోరుట్ల మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలను టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో సందర్శించి సమస్యలను సేకరించడంతోపాటు, సభ్యత్వ నమోదు చేపట్టడమైనది. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న టీపీటీఎఫ్ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ కొక్కుల రామచంద్రం మాట్లాడుతూ%ా%. ఉద్యోగ-ఉపాధ్యాయుల పాలిట మరణ శాసనం లాంటి సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దుచేసి-పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగ-ఉపాధ్యాయులకు రెండవ పిఆర్సి కమిషన్ ఏర్పాటు చేసి 2023 జూలై నుండి వర్తింపచేయాలని, ఆలోగా మధ్యంతర భృతి ప్రకటించాలని, కోర్టులో ఉపాధ్యాయుల బదిలీలకు సంబంధించి కేసులు వాయిదా పడుతున్న సందర్భంగా ఉపాధ్యాయుల పదోన్నతులను అడహాక్ పద్ధతిలో చేపట్టాలని, ఎస్జిటి మరియు పండిత పిఈటిల సమస్య పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చింత వెంకట సత్య ప్రకాష్, కోరుట్ల మండల శాఖ అధ్యక్షులు చింత మోహన్ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఎక్కలదేవి రవి, జిల్లా కమిటీ సభ్యులు ఏ. లక్ష్మీ నరసయ్య, కె. నాగరాజు, సి.హెచ్. కృష్ణ రాజన్, టి. శ్రీనివాస్, కె. శ్రీనివాస స్వామి, ఎల్. రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సామూహిక. సత్యనారాయణ వ్రతాలు



**కోరుట్ల ఆగస్ట్ 28 (ప్రజామంటలు):**
పట్టణ ఆర్య వైశ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న షష్టి పూర్తి మహోత్సవంలో భాగంగా ఆర్య వైశ్య సంఘ అభివృద్ధికి మూడవ రోజు పట్టణ పురోహితులు పురోహితులు పాలేపు రాము శర్మ ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు కొత్త సుదీర్, నీలి కాశీనాతం, పడిగల శ్రీనివాస్ పడిగల పవన్ కొత్త రాజు చక్కరి వెంకటేశ్వర్లు, కూరగాయల శ్రీహరి, పొద్దుటూరి జలంధర్ మరియు సంఘ నాయకులు పాల్గొన్నారు.



ఏలూరు నగరంలో శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో జాతీయ స్థాయి శతాధిక కవి సమ్మేళనంలో జనగామ జిల్లా పాలకుర్తి మండలం బమ్మెర గ్రామానికి చెందిన ప్రముఖ కవి మాన్యపు భుజేంధర్ పాల్గొని కవిత గానం చేయగా నిర్వాహకులు బుజెంధర్ ని శాలువా పూలమాల ప్రశంసాపత్రం జ్ఞాపికతో ఘన సత్కారం.

# నేతల అండ.. ఆగని దందా!



నిర్మల్: ప్రభుత్వ ఖజానాకు ఆదాయం ఎక్కువగా సమకూర్చే శాఖల్లో మైనింగ్ ఒకటి.. ఇందులో అధికారులు, సిబ్బంది కొరత తీవ్రంగా ఉండటం జిల్లాలో అక్రమార్కులకు కలిసి వస్తుండగా.. ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోంది. మైనింగ్ అనుమతులు పొందిన కొందరుండగా.. అను'మతి' లేకుండానే మరికొందరు యథేచ్ఛగా అక్రమ తవ్వకాలకు పాల్పడుతున్నారు. దీంతో పర్యావరణానికి హాని కలగడం తోపాటు ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం కోల్పోవాల్సి వస్తోంది. అధికారులు, సిబ్బంది కొరతతో పర్యవేక్షణ కరవైంది. మరోవైపు నేతలు, ప్రజాప్రతినిధుల అండతో అక్రమార్కులు జిల్లాలోని వాగులు, ఒర్రెల నుంచి ఇసుక తరలిస్తుండగా.. గుట్ట ప్రాంతాల నుంచి మొరం తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. భూగర్భ, గనుల శాఖతోపాటు రెవెన్యూ, పోలీసు, భూగర్భ జల శాఖ, ట్రాఫిక్ విభాగాలు అక్రమ ఇసుక, మొరం తరలింపును నిరోధించాల్సి ఉంటుంది. ఇందులో ముఖ్య భూమిక భూగర్భ, గనుల శాఖ చూడాలి. ఈ శాఖలో జిల్లాకు నాలుగు పోస్టులు మంజూరు ఉండగా.. ప్రస్తుతం ఒక్కరే ఉన్నారు. రాయల్టీ ఇన్‌స్పెక్టర్, సీనియర్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ప్రస్తుతం సహాయ సంచాలకునిగా ఉన్న క్రాంతికుమార్‌కు జిల్లా యువజన, క్రీడల అభివృద్ధి అధికారిగా ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించడంతోపాటు కామారెడ్డి జిల్లా ఇన్‌ఛార్జి భూగర్భ, గనులశాఖ సహాయ సంచాలకునిగా కొనసాగుతున్నారు. అక్రమ దందాపై అధికారులు, సిబ్బంది పర్యవేక్షణ లేక 18 గ్రామీ ణ మండలాలు, మూడు పురపాలికలు ఉన్న జిల్లాలో ఇసుక తరలింపునకు అడ్డుకట్ట పడడం లేదు. నియంత్రించాల్సిన మిగతా శాఖలు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తుండటంతో అక్రమార్కుల ఆగడాలు సాగుతున్నాయి. జిల్లాలో అధికార పార్టీ నేతలు, ప్రజాప్రతినిధుల అండతో అక్రమ మొరం, ఇసుక వ్యాపారం జోరుగా సాగుతోంది. ఎలాంటి అనుమతి లేకుండా మొరం తరలింపును అధికారులు అడ్డుకునే ప్రయత్నం చేస్తే.. సదరు నేతలు మధ్యవర్తిత్వం వహిస్తుండటంతో అక్రమార్కుల దందా దర్జాగా సాగుతోంది. లక్ష్మణచాంద మండలం వడ్యాల్ తాండ సమీపంలో, జిల్లా కేంద్రం సమీపంలోని నాగనాయిపేట్ దగ్గర, దిలావర్‌పూర్ మండలం సిర్గాపూర్, ఇలా అంతగా రాజకీయ జోక్యం ఉండటంతో సంబంధిత అధికారులు, సిబ్బంది మిన్నకుండిపోవాల్సిన పరిస్థితులు నెలకొనడంతో ఈ దందా మూడు టిప్పర్లు, ఆరు ట్రాక్టర్లలో యథేచ్ఛగా సాగుతోంది. గతేడాది కురిసిన భారీ వర్షాలతో ప్రాజెక్టులు నిండటంతో మిగులు జలాలు బయటకు వదలడంతో వాగులు, నదుల్లో పెద్దఎత్తున ఇసుక వచ్చి చేరింది. నాణ్యతతో ఉన్న ఇసుక ఉండటంతో వాటిని తోడుకునేందుకు అనధికారికంగా పరివాహక ప్రాంత గ్రామాలు వేలం పాటలు నిర్వహించారు. ఒక్కో చోట రూ. లక్ష నుంచి రూ. 15 లక్షల వరకు వెచ్చించి దక్కించుకున్నారు. వాటిని తీసుకున్న సదరు వ్యక్తులు ట్రాక్టర్‌కు రూ. 700 నుంచి రూ. వెయ్యి వరకు, టిప్పర్‌కు రూ. 1,500 నుంచి రూ. 3 వేల వరకు వసూలు చేస్తున్నారు. తరలించే వారు నీటి నుంచి తీస్తూ అక్కడే జాలి పడుతున్నారు. కళ్లెదుటే ఇదంతా సాగుతున్నా.. పట్టించుకున్న వారే కరవయ్యారు. ప్రస్తుతం మార్కెట్‌లో నాణ్యతను బట్టి ట్రాక్టర్ ఇసుక రూ. 3 వేల నుంచి రూ. 5 వేల వరకు, టిప్పర్ ధర రూ. 7 వేల నుంచి రూ. 15 వేలు పలుకుతోంది.

# పంచాయతీలకు ప్రోత్సాహకం..



మంచిర్యాల :హాజీపూర్ మండలంలోని గుడిపేట పంచాయతీని కనీస మౌలిక వసతుల కల్పన కింద జాతీయ పంచాయతీ అవార్డుకు ప్రతిపాదించారు. ఇందులో రహదారులు, తాగునీటి సరఫరా, కార్యాలయంలో కంప్యూటర్ సేవలు, బస్‌స్టాప్, కార్యాలయ భవనం, మరుగుదొడ్ల సౌకర్యం, పారిశుద్ధ్య నిర్వహణ, వారసంత, రీడింగ్ గది, వీధిదీపాల నిర్వహణ వంటి అంశాలపై ప్రత్యేక ప్రొఫార్మాలో పొందుపరిచారు. గ్రామంలోని వసతులను పరిశీలించిన ప్రభుత్వం వంద మార్కులు వేసింది. దీంతో జాతీయ పంచాయతీ అవార్డు దక్కే అవకాశముంది. జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని పంచాయతీల్లో మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి, మెరుగైన సేవలు, సామాజిక భద్రత వంటి వాటిలో ప్రజలకు అందుతున్న సేవలను గుర్తించి పంచాయతీలను ప్రోత్సహించేందుకు కేంద్రం జాతీయస్థాయిలో అవార్డులు అందజేయనుంది. దీనికోసం క్షేత్రస్థాయిలో ఆయా పంచాయతీల్లో నిధుల వినియోగం, సామాజిక భద్రత, మహిళలు, చిన్నారుల సేవలు, ఆర్థిక వృద్ధి, ఆరోగ్యం, తాగునీరు, పారిశుద్ధ్య పనులు, రికార్డుల అమలు, పన్నుల వసూళ్లు వంటి పలు అంశాల్లో చూపిన ప్రతిభ ఆధారంగా ప్రతిపాదనలు పంపించారు. వీటిని పరిశీలించి జాతీయ పంచాయతీ అవార్డులు అందజేయనుంది. ఇప్పటికే ప్రతిపాదనలను పరిశీలించిన కేంద్రం పంచాయతీలకు మార్కులు కేటాయించింది. వీటిలో ఐదు పంచాయతీలు వివిధ అంశాల్లో వంద మార్కులు సాధించడంతో అవార్డులు దక్కే అవకాశాలున్నాయి. జాతీయ స్థాయిలో వివిధ అంశాల ఆధారంగా ప్రజలకు ఉత్తమంగా సేవలు అందించిన పంచాయతీలను పరిశీలించి ఆయా పంచాయతీలకు జాతీయస్థాయి అవార్డులు అందజేయాలని కేంద్రం నిర్ణయించింది. గ్రామాల్లో వివిధ అంశాలపై ప్రత్యేకంగా రూపొందించిన ప్రొఫార్మాలో వివరాలు సేకరించి మార్కులు కేటాయిస్తోంది. జిల్లా వ్యాప్తంగా తొమ్మిది విభాగాల్లో పంచాయతీలను విభజించి అధికారులు ప్రతిపాదనలు పంపించార్లు. ప్రజల ఆర్థికాభివృద్ధి, ఆరోగ్యం, పిల్లలు, మహిళల సంక్షేమం, పారిశుద్ధ్యం నిర్వహణ, కనీస మౌలిక వసతుల కల్పన, సామాజిక భద్రత, గుడ్‌గవర్నెన్స్, తాగునీటి లభ్యత వంటి అంశాలపై పంచాయతీలను ఎంపిక చేసి ప్రొఫార్మాలో పొందుపరిచి పంపించారు. వీటిని పరిశీలించిన ప్రభుత్వం జిల్లా వ్యాప్తంగా కనీస మౌలిక వసతుల కల్పన కింద రెండు, సామాజిక భద్రత కింద రెండు, గుడ్‌గవర్నెన్స్ కింద ఒక పంచాయతీకి వంద మార్కులు కేటాయించింది. మెరుగైన మార్కులు సాధించిన ఐదు పంచాయతీలకు జాతీయ పంచాయతీ అవార్డులు దక్కే అవకాశం ఉంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్దేశిత అంశాల్లో పంచాయతీల పనితీరును పరిశీలించి అర్హత కలిగిన పంచాయతీల వివరాలను ప్రత్యేక ప్రొఫార్మాలో పొందుపరిచి పంపించాం. జాతీయ పంచాయతీ అవార్డులు అందజేయడం వల్ల పంచాయతీలకు ప్రోత్సాహకరంగా ఉంటుంది. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందే అవకాశముంటుంది. అభివృద్ధిలో పోటీతత్వం పెరుగుతుంది.

# వంతెనపై గుంతలు.. ప్రాణాలకు ముప్పు



మంచిర్యాల :మంచిర్యాలలోని రైల్వే ఎత్తు వంతెనపై ఏర్పడిన గుంతలతో వాహనదారులు ఏ క్షణంలో ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు. రహదారి మధ్యలో గుంతలు పడటం, రహదారికి, ఫుట్‌పాత్‌కు మధ్యలో కిందికి కాలువలా ఉండటంతో వాహనదారులు అదుపుతప్పి పడిపోతున్నారు. మంచిర్యాల లోని రైల్వే ఎత్తు వంతెనపై ఏర్పడిన గుంతలు ప్రమాదకరంగా మారాయి. నిత్యం వేలాది వాహనాలు నడిచే వంతెనపై పడిన గుంతలు పూడ్చడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు. ఆ గుంతలతో వాహనదారులు అదుపు తప్పి ప్రమాదాలకు గురవుతున్న అధికారులు పట్టించుకోవడం లేదు. జిల్లా అధికారులు, కీలక ప్రజాప్రతినిధులు రోజు ఆ గుంతల దారి నుంచి వెళ్తున్నారే తప్ప మరమ్మతులు చేయించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారు. ఇక్కడ 30 ఏళ్ల కిందట రైల్వే ఎత్తు వంతెన నిర్మించారు. అప్పుడు వాహనాల రద్దీ తక్కువగా ఉండటంతో ఎక్కువ వెడల్పుగా నిర్మించలేదు. ఇప్పుడు మహారాష్ట్ర నుంచి హైదరాబాద్‌కు వెళ్లే భారీ వాహనాలు కూడా ఇదే వంతెనపై నుంచి వెళ్లడంతో ట్రాఫిక్ సమస్య ఎక్కువైంది. ఆ వంతెనకు ఇరు పక్కల ఫుట్‌పాత్‌లపై మొక్కల కుండీలు పెట్టడం, రహదారిపై గుంతలు పడటంతో వాహనదారులు అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతున్నారని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆ వంతెన అప్రోచ్‌రోడ్డుపై గతంలో బీటీ (డంబర్) వేసినప్పుడు రోడ్డు రోలర్ తో తొక్కించకుండా నామమాత్రంగా వేయడంతో వాహనాల రాకపోకలతో అక్కడ దారి ఎత్తు వంపులుగా మారి ద్విచక్రవాహనాదారులు అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతున్నారు. రైల్వే ఎత్తు వంతెన ఫుట్‌పాత్‌లపై సుందరీకరణ పేరుతో పెద్ద కుండీలు ఏర్పాటు చేసి అందులో మొక్కలు పెంచుతున్నారు. ఇరుపక్కల వాహనాలు రాకపోకలు సాగించినప్పుడు పాదచారులు ఫుట్‌పాత్‌లపై నడవలేని పరిస్థితి ఏర్పడింది. మూడేళ్ల కిందట ఓ ఫొటోగ్రాఫర్ ద్విచక్ర వాహనం అదుపుతప్పి మొక్కల కుండీకి ఢీకొని మృతి చెందాడు. ఇప్పుడు ఆ కుండీల్లో పెంచుతున్న మొక్కల కొమ్మలు ఏపుగా పెరిగి రహదారి గుండా వెళ్లే వాహన చోదకులకు తగులుతున్నాయి.

# పనుల్లో జాప్యం.. స్థానికులకు శాపం



నిర్మల్ : 'పట్టణంలోని చైన్‌గేట్– బంగల్‌పేట్ మార్గంలో నిత్యం వాహనరద్దీతో ప్రజలు సతమతమవుతున్నారు. ముఖ్యంగా పాత బస్తీ ప్రాంతం వారికి ఈ మార్గం నరకయాతనగా మారుతోంది. దీర్ఘకాలంగా నెలకొన్న ఈ సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాం. రహదారిని 40 అడుగులుగా విస్తరిస్తాం. విద్యుద్దీపాలు ఏర్పాటుచేస్తాం. రాకపోకలు సులభతరం చేస్తాం. ప్రజలు సహకరించాలి.'.. కొన్నేళ్ల క్రితం నాయకులు ఎంతో ఆర్భాటంగా చేసిన ప్రకటన ఇది. కానీ, ఆచరణలో అమలుకు నోచుకోలేదు. రోజులు గడుస్తున్నా పనులు ఇంకా కొనసా.. గుతూనే ఉన్నాయి. ఫలితంగా స్థానికులంతా నిత్యం ఇక్కట్లతో సతమతమవుతున్నారు. ప్రధాన మార్గం కావడంతో భవిష్యత్తు అవసరాలకు ఇబ్బందులు ఏర్పడకుండా రహదారిని విస్తరించాలని నిర్ణయించారు. ఇరువైపులా ఉన్న ఇళ్లు, దుకాణాలు, ఇతర నిర్మాణాలు తొలగిస్తామని, నష్టపోయే బాధితులను ఆదుకుంటామని ప్రకటించారు. దీంతో రహదారి విస్తరణకు అందరూ అంగీకరించారు. అయితే.. క్రమపద్ధతిలో పనులు చేపట్టాల్సిన అధికారులు క్షేత్రస్థాయిలో దాన్ని విస్మరించారు. ఇష్టారీతిన తొలగించారు. దీంతో కొన్ని ప్రదేశాల్లో రహదారి వెడల్పుగాను, మరికొన్నిచోట్ల ఎప్పటిలాగే అన్నట్లుగా పరిస్థితి తయారైంది. కొన్నిచోట్ల ఇరువైపులా మురుగుకాలువలు నిర్మించగా, మరికొన్నిచోట్ల పనులు జరగాల్సి ఉంది. ఇరువైపులా వీధిదీపాలు ఏర్పాటుచేసేందుకు పిల్లర్లను నిర్మిస్తున్నారు. జాతీయరహదారి సుందరీకరణ పేరిట శివాజీచౌక్ నుంచి డాక్టర్స్‌లేన్ వరకున్న మార్గాన్ని రూ. 7 కోట్లకు పైగా నిధులతో అభివృద్ధి చేశారు. ఇరువైపులా పాదబాటలు నిర్మించారు. అవసరమైన చోట్ల విస్తరణ చేశారు. తక్కువ సమయంలోనే ఈ పనులన్నీ పూర్తయ్యాయి. ప్రధాన మార్గం కావడంతో వేగంగా పనులు చేపట్టడం హర్షణీయమే అయినా.. అత్యవసరమైన అంతర్గత రహదారి విషయంలో మాత్రం నిర్లిప్తతగా వ్యవహరించడం స్థానికులను ఆందోళనకు గురిచేస్తోంది. పైన పటారం–లోన లొటారం అన్నచందంగా పరిస్థితిని మార్చారని మండిపడ్తున్నారు. చైన్‌గేట్ నుంచి బ్రహ్మపురి పోస్టాఫీసు వరకు రహదారిని బీటీ రోడ్డుగా మార్చారు. ఇదంతా హడావిడిగా పూర్తిచేశారు. ఫలితంగా నెలలు తిరక్కుండానే రోడ్డు దెబ్బతింటోంది. పలుచోట్ల గుంతలు ఏర్పడుతున్నాయి. బ్రహ్మపురి నుంచి బంగల్‌పేట్ వరకున్న రహదారిని తవ్వి అలాగే వదిలేశారు. దీంతో పనులు చేయడాన్ని మర్చిపోయారా అనే అనుమానాలు తలెత్తుతున్నాయి. అదే సమయంలో నిత్యం వచ్చిపోయే వాహనాలతో ఈ మార్గమంతా దుమ్మురేగుతోంది. సమీపంలో నివసిస్తున్నవారు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎప్పటికప్పుడు పనులు పూర్తిచేస్తామని అధికారులు చెప్తున్నా.. ఆచరణలో మాత్రం చిత్తశుద్ధి కరవవుతోంది. గాంధీచౌక్ ప్రాంతంలో నిత్యం రద్దీగా ఉంటుంది. రహదారి పనులు నెమ్మదిగా సాగుతున్నాయి. దాదాపు మూడేళ్లవుతున్నా ఇంకా పనులు పూర్తికాక అవస్థలు తప్పటం లేదు. దుమ్ము, ధూళి కారణంగా దుకాణాల్లోని వస్తువులు దెబ్బతింటున్నాయి. రోజూ శుభ్రం చేసినా ఫలితం ఉండటం లేదు. పాతవాటిలా మారుతుండటంతో గిరాకీ దెబ్బతింటోంది.

# నిధుల్లేక.. ముందుకు సాగక..



మాచర్ల :బెల్లంకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అభివృద్ధి పనులకు నాడు.. నేడు కింద రూ. 45.87 లక్షల నిధుల్ని కేటాయించారు. రివాల్వింగ్ ఫండ్‌తోపాటు అదనంగా వచ్చిన నిధులు కలిపి రూ. 10 లక్షలు అందాయి. వాటితో మరుగుదొడ్లు, తాగునీటి బోరు నిర్మాణం చేపట్టారు. కళాశాల చుట్టూ ప్రహరి గోడ నిర్మాణానికి సామగ్రి కొనుగోలు చేశారు. ఆ పనితోపాటు మిగిలిన వాటిపై దృష్టి సారిద్దామంటే నిధుల్లేవు. దీంతో నెల రోజులుగా నాడు.. నేడు పనులు ఈ కళాశాలలో నిలిచిపోయాయి. సత్తెనపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు రూ. 51.63 లక్షలు కేటాయించారు. రివాల్వింగ్ ఫండ్‌గా రూ. 7.74 లక్షలు కేటాయించారు. వాటితో గతంలో నాబార్డు నిధులతో నిర్మించి అసంపూర్తిగా ఉన్న పైఅంతస్తులోని గదుల ఫ్లోరింగ్ చేపట్టారు. ఆర్వో ప్లాంట్ వచ్చినా ఇంకా బిగించలేదు. కేంద్రీకృత సంస్థల నుంచి తలుపులు, ఫర్నిచర్, భవన నిర్మాణ సామగ్రి సరఫరా అవ్వాల్సి ఉండగా ఇంకా రాలేదు. దీంతో పనులు రెండు నెలలుగా జరగట్లేదు. నిధుల్లేక.. కేంద్రీకృత సంస్థల నుంచి సామగ్రి సరఫరా అవ్వక జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో నాడు.. నేడు పనులు నిలిచిపోయాయి. గతేడాది ఆగస్టులో కళాశాలల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయించింది. విద్యార్థుల తల్లిదండ్రులు, కళాశాల బాధ్యులు, ఇంజినీరింగ్ అధికారులతో కలిసి కళాశాల అభివృద్ధి కమిటీల్ని ఏర్పాటు చేసి వాటితో పనులు చేపట్టేందుకు అక్టోబరు వరకు సమయం పట్టింది. పనులు వేగవంతమవుతున్న తరుణంలో రెండో విడత నిధులు అందలేదు. దీంతో ఎక్కడికక్కడ పనులు ఆగిపోయాయి. కొన్ని కళాశాలల్లో రివాల్వింగ్ ఫండ్‌లో కొంత నగదు మిగిలి ఉన్నప్పటికి అవి ఎందుకు కొరగాకుండా ఉన్నాయి. మొత్తం కేటాయింపుల్లో 15 శాతమే తొలివిడతలో ఇచ్చారు. వాటితో వెంటనే పనులు చేపడితే మిగిలిన నిధులు, కేంద్రీకృత సంస్థల నుంచి అవసరమైన సామగ్రి, పరికరాలు సమకూరుస్తామని చెప్పినా అటు నిధులు.. ఇటు సామగ్రి రావట్లేదు. జిల్లాలో తొమ్మిది కళాశాలలుండగా అన్నింటికి నిధులు విడుదలయ్యాయి. రివాల్వింగ్ ఫండ్ ఖర్చయిపోయి మిగిలిన ముఖ్య పనులకు నిధుల అవసరం ఉన్నా అవి ఇంకా రావట్లేదు. నిధులు త్వరగా విడుదల అవ్వకుంటే ఇప్పటివరకు పూర్తయిన పనులతో ప్రయోజనం ఉండదనే అభిప్రాయం కొన్ని కళాశాలల అభివృద్ధి కమిటీల నుంచి వ్యక్తమవుతోంది.

# జూన్ చివరి నాటికి కాంగ్రెస్ జాబితా



హైదరాబాద్, కర్నాటక అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో జోష్ పెంచాయి. తెలంగాణలోనూ అధికారంలోకి రాగలమనే విశ్వాసాన్ని మరో మెట్టు పైకి తీసుకు వెళ్ళాయి. కర్నాటకలో కాంగ్రెస్ పార్టీని గెలిపించిన ఎన్నికల వ్యూహకర్త, సునీల్ కనుగోలు తెలంగాణ కాంగ్రెస్‌కు కూడా ఎన్నికల వ్యూహకర్తగా పని చేస్తోండటంతో.. వచ్చే ఎన్నికల్లో గెలుపుపై తెలంగాణ కాంగ్రెస్ లో ఆశలు నెలకొన్నాయి. అంతే కాదు, అక్కడ పాటించిన పద్ధతిలోనే, అదే పంథాలో తెలంగాణలో అడుగులు వేయాలని కాంగ్రెస్ నాయకత్వం నిర్ణయించినట్లు పార్టీ వర్గాల సమాచారం. అందులో భాగంగా, ఎన్నికల వ్యూహ హకర్త సునీల్ కనుగోలు బృందం ఇచ్చిన సర్వే రిపోర్టుల ఆధారంగా అభ్యర్ధులను ముందుగానే ఖరారు చేయాలని పార్టీ అధిష్టానం నిర్ణయించినట్లు తెలుస్తోంది. కర్ణాటకలో అభ్యర్ధుల ఎంపికకు చివరి క్షణం వరకు వేచి చూసే పద్ధతికి స్వస్తి చెప్పిన హస్తం పార్టీ, తెలంగాణలోనూ అదే పద్ధతిని ఫాలో అవుతోందని అంటున్నారు. కనీసం సగం నియోజకవర్గాలకు ఎన్నికల నోటిఫికేషన్ కంటే ముందుగానే అభ్యర్థులను ఖరారు చేయాలని కాంగ్రెస్ నాయకత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. జూన్ నెలాఖరులోగా దాదాపు 50 శాతం నియోజక వర్గాలకు అభ్యర్థులను ఫైనల్ చేసేందుకు కసరత్తు చేస్తున్నట్లు చెపుతున్నారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే అనేక సర్వేలు నిర్వహించిన సునీల్ కనుగోలు బృందం, ఇప్పడు తాజాగా మరో సర్వే నిర్వహిస్తోందని, ఈ సర్వే ఫలితాలు వచ్చిన వెంటనే సర్వే రిపోర్టులను విశ్లేషించి 60 మంది అభ్యర్ధులతో తొలి జాబితా సిద్ధమవుతుందని అంటున్నారు. అభ్యర్ధుల పేర్లను వెంటనే ప్రకటించకుండా, ఏంపికైన అభ్యర్ధులకు పచ్చ కార్డు పంపుతారని అంటున్నారు. సర్వేలలో వచ్చిన ఫలితాల ఆధారంగా నియోజకవర్గాల్లో గ్రాఫ్ తక్కువగా ఉన్న నేతలను వేరే నియోజకవర్గాలకు మార్చుతారు. కర్ణాటకలో ఇదే ప్లాన్‌ను అమలు చేసి కాంగ్రెస్ సక్సెస్ అయింది. ఇప్పుడు తెలంగాణ కాంగ్రెస్ కూడా అదే ప్లాన్‌ను అమలు చేయాలని చూస్తోంది. సునీల్ కనుగోలు టీమ్‌తో పాటు ఇతర ఇండిపెండెంట్ ఏజెన్సీలు ఇచ్చే రిపోర్టుల ఆధారంగా నేతలు పోటీ చేసే నియోజకవర్గాలను మార్చే అవకాశముందని అంటున్నారు. ఓ వంక అభ్యర్ధుల ఎంపిక కసరత్తు సాగిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకత్వం, మరో వంక కర్ణాటక తరహాలో ముందస్తు ఎన్నికల ప్రచారాన్ని సిద్ద చేస్తునట్లు తెలుస్తోంది. జూన్ 2న తెలంగాణ అవతరణ దినోత్సవం ముగిసిన తర్వాత ప్రచారాన్ని ఉధృతం చేయాలని కాంగ్రెస్ నాయకత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది.ముఖ్యంగా, తెలంగాణ ఇచ్చిన అమ్మ సోనియమ్మ అనే నినాదంతో ప్రచారాన్ని పాజిటివ్ నోట్ తో ప్రారంభించేందుకు ప్రచార సామాగ్రిని సిద్దం చేస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే, కర్ణాటక ఎన్నికల్లో పెద్దగా ప్రచారంలో పాల్గొనని సోనియా గాంధీ తెలంగాణలో కొంత విస్తృతంగా పర్యటించే అవకాశం ఉందని అంటున్నారు. అలాగే, రాహుల్ గాంధీ, ప్రియాంకా వాద్రా తెలంగాణలో మరింత విస్తృతంగా పర్యటించే విధంగా ప్రణాళికలు సిద్దం చేస్తున్నట్లు తెలుస్తోంది.ఇందులో భాగంగా సోనియా, రాహుల్, ప్రియాంక గాంధీలలో ఒకరైనా ప్రతీనెలా రాష్ట్ర పర్యటనకు వచ్చేలా ప్లాన్ చేస్తోన్నారని అంటున్నారు.. అలాగే ఏఐసీసీ అగ్రనేతలతో పాటు కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఇతర సీనియర్ నాయకులు రాష్టంలో విస్తృతంగా పర్యటించేందుకు ప్రణాళికలు సిద్దంవుతున్నట్లు తెలుస్తోంది. అంటే ఫలితం ఎలా ఉంటుంది అనేది పక్కన పెడితే, కర్ణాటకలో కాంగ్రెస్ గెలుపు, టీ కాంగ్రెస్ ను రేసులోకి తీసుకు వచ్చింది. అంతే కాదు, బీఆర్ఎస్ కు ప్రధాన ప్రత్యర్ధి కమలం కాదు, కాంగ్రెస్ పార్టీనే అని , బీజేపీ నాయకులే బహిరంగంగా ఒప్పు కుంటున్నారంటే... ఒక్క గెలుపుతో హస్త రేఖలు ఎలా మరిపోయాయో ..అర్థం చేసుకోవచ్చు.

# తరచూ ప్రమాదాలకు గురవుతున్న ఆర్టీసీ బస్సులు

## వేధిస్తున్న విడిభాగాల కొరత

అమరావతి:కొత్త బస్సుల ఊసే లేకపోవడంతో పాత బస్సులనే అరకొరగా మరమ్మతులు చేసి ఆర్టీసీ నడుపుతోంది. డిపోలకు తగి నన్ని విడిభాగాలు సరఫరా చేయడం లేదు. ఫలితంగా ప్రయాణికుల భద్రత గాలిలో దీపంలా మారుతోంది. ఇటీవలి కాలంలో తరచూ ఏదో ఒక ప్రాంతంలో ఆర్టీసీ బస్సులు ప్రమాదాలకు గురవుతున్నాయి. అదృష్టవశాత్తు ఎక్కడా ప్రాణ నష్టం చోటుచేసుకోలేదు కాబట్టి సరిపోయింది. లేనిపక్షంలో పెద్ద సంఖ్యలో ప్రాణాలు గాలిలో కలిసిపో యేవి. తాజాగా ఆదివారం తెల్లవారుజామున.. హైదరాబాద్ నుంచి విజయవాడ వస్తున్న వెన్నెల బస్సు.. సాంకేతిక సమస్యతో సూర్యాపేట వద్ద ఆగింది. అందులోని ప్రయాణికులను వేరే బస్సులో ఎక్కించి పంపించారు. అక్కడ స్పేర్‌గా ఉన్న అమరావతి బస్సును తీసుకొచ్చి అందులోని బ్యాటరీ నుంచి వెన్నెల బస్సుకు వైర్ల ద్వారా స్టార్ట్ చేసేందుకు ప్రయత్నించగా షార్ట్ సర్క్యూట్ అయింది. అమరావతి బస్సు దగ్ధమైంది. ఫైర్ ఇంజిన్ వచ్చే లోగా దీని ముందు ఉన్న వెన్నెలకు కూడా మంటలు అంటుకుని పాక్షికంగా కాలిపోయింది. ఎన్టీఆర్ జిల్లాలో 632 ఆర్టీసీ బస్సులు ఉన్నాయి. ఇవి రోజుకు 2.78 లక్షల కి.మీ తిరుగుతుంటాయి. కృష్ణా జిల్లాలో 317 బస్సులను నిత్యం 1.48 లక్షల కిలోమీటర్లలో సంస్థ నడుపుతోంది. ఒక బస్సు సర్వీసుకు వెళ్తే మరో బస్సుకు విడి భాగాలు అమర్చి ఆ రోజుకు నెట్టుకొస్తున్నారు. మరమ్మతులకు అవసరమైన విడిభాగాల కొరత కూడా వేధిస్తోంది. ఈనెల 21న అర్ధరాత్రి జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు టోల్‌గేట్ వద్ద విజయవాడ డిపోనకు చెందిన గరుడ బస్సు బోల్తా పడింది. విజయవాడ నుంచి హైదరాబాద్ వెళ్తున్న ఈ బస్సు హెడ్‌లైట్లు సరిగా వెలగడం లేదని డ్రైవర్ గుర్తించారు. దీనికి తోడు బస్సులో విద్యుత్తు సమస్యలు కూడా ఉన్నాయి. జగ్గయ్యపేట డిపోలో మరమ్మతులు చేయిద్దామని అనుకునే లోగానే ఏడు కిలోమీటర్లు దూరంలో హెడ్‌లైట్ల వెలుతురు సరిగా లేక చీకట్లో జాతీయ రహదారి పక్కన బోల్తా పడింది. ఈ ఘటనలో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. కృష్ణా జిల్లాలో గతేడాది గుడివాడ నుంచి విజయవాడకు బయలుదేరిన పల్లె వెలుగు బస్సులో మంటలు చెలరేగాయి. షార్ట్ సర్క్యూట్‌తో ప్రమాదం జరిగింది. గుంతల రోడ్డుపై బస్సు కుదుపులకు గురవడంతో బానెట్‌లో విద్యుత్తు తీగలు షార్ట్‌సర్క్యూట్‌కు గురయ్యాయి. ఒక్కసారిగా అధిక వోల్టేజి విద్యుత్తు ప్రవహించడంతో ప్రమాదం జరిగింది. ఘటన చోటుచేసుకున్న సమయంలో బస్సులో ఉన్న 55 మంది ప్రయాణికులు ప్రాణాలతో బయటపడ్డారు. విద్యాధరపురం డిపోలో మూడు నెలల నెలల క్రితం రెండు సీఎన్జీ బస్సులు కాలిపోయాయి. ఈ ఘటన వేకువజామున చోటుచేసుకోవడంతో ప్రాణాపాయం తప్పింది. తొలుత మంటలు చెలరేగిన బస్సులో గ్యాస్ లీక్ కావడం వల్ల ఘటన జరిగింది. మానిఫోల్డ్ వేడిగా ఉన్నా గ్యాస్‌ను ఎక్కువ ఒత్తిడితో ఎక్కించడం వల్ల ఘటన జరిగి ఉంటుందని గుర్తించారు.



దీనికి తోడు బరస్ట్ డిస్క్ నుంచి లీకేజీ అయి అక్కడే ఉన్న సైలెన్సర్ ద్వారా బయటకు రావడం వల్ల మంటలు అంటుకున్నాయి. బాగా పాడైన వాటికి కూడా నామమాత్రంగా మరమ్మతులు చేసి నడుపుతున్నారు. విజయవాడలోని బస్సుల్లో చాలా వరకు 13 లక్షల కి.మీ వరకు తిరిగినా ఇంకా నగరంలో తిప్పుతూనే ఉన్నారు. వీటికి విడిభాగాల కొరత వేధిస్తున్నా అరకొరగా మరమ్మతులు చేసి నడిపిస్తున్నారు. వీటిని పూర్తిగా తీసేయాలన్నా తొలగించలేని పరిస్థితి. సీఎన్జీ బస్సుల విడి భాగాలకు సంబంధించి ఆర్డర్ పెడుతున్న దాంట్లో సగమే అందుతున్నాయి. అవి కూడా ఎక్కువ రోజులు నిరీక్షించిన తర్వాతే వస్తున్నాయి.

# ప్రత్యేక నీరు అందేనా?

వనపర్తి :వేసవిలో జిల్లాకు మంచినీటి సమస్య ఎదురవకుండా రూ.300 కోట్లతో చేపట్టిన ప్రత్యేక తాగునీటి పథకం పనులు ఇంకా పూర్తికాలేదు. నిర్దేశించిన రీతిలో అన్నింటినీ పూర్తిచేసి వేసవిలో శుద్ధిచేసిన నీటిని ఇంటింటికీ సరఫరా చేయాలని మంత్రి నిరంజన్‌రెడ్డి ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. ఈనెల 8న జిల్లా కలెక్టరు తేజస్ నందలాల్ పవార్ ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో కలిసి గోపాల్‌పేటలో జరుగుతున్న పథకం పనులను పరిశీలించి, నెల రోజుల్లోగా అన్ని పనులూ పూర్తిచేయాలని గట్టిగా చెప్పారు. దీంతో జిల్లాలోని సుమారు 400 ఆవాసాలకు మంచినీటిని సరఫరా చేయడానికి అధికారులు కసరత్తు చేస్తున్నారు. అయితే నెల రోజుల్లోగా పనులు పూర్తవుతాయా లేదా అన్నదే సమస్య. అక్కడక్కడా మిగిలిపోయిన పైపులైను పనులను ఇంకా పూర్తిచేయడానికి, నీటిశుద్ధి ప్లాంట్లలో నిర్మాణాలు పూర్తికావడానికి ఇంకా సమయం పట్టే అవకాశం కన్పిస్తోంది. వనపర్తి జిల్లా కేంద్రంతో పాటు గోపాల్‌పేట, పెద్దమందడి, ఖిల్లాగణపురం, ఆత్మకూరు, అమరచింత, రేవల్లి, కొత్తకోట, మదనాపురం తదితర మండలాలకు రామన్‌పాడు జలాశయం నుంచి మంచినీటిని సరఫరా చేస్తున్నారు. రామన్‌పాడు, కానాయపల్లిల్లో ఉన్న ప్లాంట్లలో నీటిని శుద్ధిచేసి, అక్కడి నుంచి గ్రామాలకు సరఫరా చేస్తున్నారు. అయితే వేసవి కాలంలో జూరాల ప్రాజెక్టులో నీటిమట్టం తగ్గిపోవడం వలన తాగునీటి పథకాలకు నీటి సరఫరా సాధ్యంకావడం లేదు. వేసవిలో ఈ గండం నుంచి గట్టెక్కేందుకు వనపర్తి జిల్లాకు మరో తాగునీటి పథకం అవసరమని భావించిన మంత్రి నిరంజన్‌రెడ్డి ముఖ్యమంత్రితో మాట్లాడి, రూ.300 కోట్ల వ్యయమయ్యే



ఈ పథకాన్ని తీసుకొచ్చారు. 2020 అక్టోబరు 12న మంత్రి నిరంజన్‌రెడ్డి పెద్దమందడి మండలం బుగ్గపల్లితండా, గోపాల్‌పేటలో నీటిశుద్ధి ప్లాంట్ల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు. ఈ ప్రత్యేక పథకం ద్వారానే జిల్లాలోని అన్ని ప్రాంతాలకు మంచినీటిని సరఫరా చేయడానికి అధికార యంత్రాంగం చర్యలు చేపట్టింది. కొత్తగా చేపట్టిన ఈ పథకానికి శ్రీశైలం ప్రాజెక్టు వెనుక జలాలను ఎల్లూరు జలాశయం నుంచి తీసుకోవాలని నిర్ణయించారు. ఇప్పటికే ఎల్లూరు జలాశయం నుంచి నీటిని 'మిషన్ భగీరథ' పథకం కోసం రేవల్లి మండలం నాగపూరు వరకు తీసుకొచ్చారు. ప్రత్యేక పథకానికి నాగపూరు నుంచి నీటిని తరలించడానికి ప్రత్యేక పైపులైను నిర్మాణం జరుగుతోంది. నాగపూరులో శుద్ధిచేసిన నీటిని నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కల్వకుర్తి ప్రాంతాలకు తరలిస్తున్నారు. ముడి జలాన్ని జడ్చర్ల, మహబూబ్‌నగర్‌లకు తరలిస్తున్నారు.

# అప్రమత్తంగా లేకుంటే ఆయువు తీరినట్లే..!

## నూర్పిడి యంత్రంపై అవగాహన లేక మృత్యుఒడిలోకి



నిర్మల్:జిల్లాలో శనగ పంట కోతలు మొదలయ్యాయి. ఆ పంట నూర్పిడి చేసే సమయంలో అక్కడ పనిచేస్తున్న కూలీలు అప్రమత్తంగా లేకుంటే ఏదో ఒక వైపు నుంచి యంత్రంలో పడి ప్రాణాలు కోల్పోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. జిల్లాలో మూడు రోజుల వ్యవధిలో శనగ నూర్పిడి చేసేటప్పుడు యంత్రం వద్ద నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఇద్దరు యువకులు మృతి చెందిన సంఘటన కలచి వేస్తోంది. ఉపాధినిచ్చే యంత్రాలు ఊపిరి తీస్తున్నాయి.. మధ్యప్రదేశ్‌లోని శివపూరి జిల్లా కథోరా, మంగోరా పరిసర ప్రాంతాలతోపాటు రాజస్థాన్ నుంచి శనగ సీజన్‌లో నూర్పిడి యంత్రాలతో ఉపాధి నిమిత్తం ఇక్కడికి వస్తుంటారు. కొంత మందికి సొంత యంత్రాలు ఉండగా, మరికొందరు లీజుకు తీసుకుని ఉపాధి పొందుతున్నారు. కూలీలను వెంట తెచ్చుకుని ఉపాధి కల్పిస్తున్నారు. ఈ క్రమంలో ఉపాధికి వచ్చిన వలస కూలీలకు నూర్పిడి యంత్రాలపై అవగాహన లేకపోవడం ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. కొందరు కూలీలు మద్యం మత్తులో ఉండి పనిచేసేటప్పుడు ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శనగ నూర్పిడి చేసే సమయంలో సరైన జాగ్రత్తలు పాటించకపోవడంతో శుక్రవారం ముథోల్ మండలం విటోలి గ్రామ శివారులో పంట చేనులో శనగ పంట నూర్పిడి చేస్తుండగా యంత్రంలో పడి 22 ఏళ్ల మనీష్, ఆదివారం రాత్రి తానూరు మండలం కార్బల గ్రామ సమీపంలో అదే మాదిరిగా 26 సంవత్సరాల దినేశ్ అనే యువకుడు మృతి చెందినట్లు తెలుస్తోంది. ఉపాధినిచ్చే యంత్రాలు ఊపిరి తీస్తుండటంతో వలస కూలీల్లో ఆందోళన నెలకొంది. శనగ పంట నూర్పిడి చేసే సమయంలో యంత్రం వద్ద కూలీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నామని భైంసా మండల వ్యవసాయ అధికారి రాంచందర్‌నాయక్ అన్నారు. నూర్పిడి యంత్రం ఆపరేటర్ మినహా ఇతర కూలీలు దగ్గర ఉండరాదు. యంత్రం వద్ద ఉన్న వారు మెడలో రుమాలు, తువాలు వంటి వస్త్రాలు వేసుకోవద్దు. పంట నూర్పిడి చేసే సమయంలో గాలి ఎక్కువగా ఉండటంతో కూలీలు వదులు దస్తులు వేసుకోవద్దు. నూర్పిడి చేసే సమయంలో పంట కాడు అవసరం మేరకు వేస్తూ ఉండాలి. యంత్రం ఆగిన సమయంలో చేతితో కాకుండా కర్ర వినియోగించి కాడును లోనికి పంపించాలి. మద్యం, మత్తు వంటి వాటికి దూరంగా ఉండాలి. యంత్రం వద్ద అతి జాగ్రతంగా ఉంటూ పనులు చేస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవు.

# తల్లీబిడ్డలకు వరం.. జననీ నిరీక్షణ కేంద్రాలు..



ఆదిలాబాద్, : ఉమ్మడి జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో మారుమూల ఆదివాసీ గూడేలు, తండాల్లో నివసించే ప్రజలు రవా ణా పరంగా ఇబ్బందులు పడుతున్నారు. వానకాలం లో వాగులు, వంకలు పొంగడంతో రాకపోకలకు అం తరాయం కలుగుతుంది. దీంతో గర్భిణులకు ప్రసవ సమయం వచ్చినప్పుడు ఆస్పత్రులకు చేరుకోలేక తల్లీబిడ్డలు మరణించిన ఘటనలు ఉన్నాయి. ఈ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఉమ్మడి జిల్లాలో నాలుగు చోట్ల ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్, ఆసిఫాబాద్ ఆస్పత్రుల్లో జననీ నిరీక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసింది. వీటిలో గర్భిణుల కోసం ప్రత్యేక బెడ్‌లను అందుబాటులోకి తీసుకొచ్చింది. గర్భిణులను ప్రసవ సమయం కంటే పది రోజులు ముందుగానే వైద్య సిబ్బంది 102 వాహనాల్లో ఈ కేంద్రాలకు తరలిస్తారు. వైద్యులు గర్భిణుల ఆరోగ్యాన్ని పర్యవేక్షించడంతోపాటు వారికి పౌష్టికాహారం అందజేస్తారు. ప్రసవం అనంతరం వారికి కేసీఆర్ కిట్, తల్లీబిడ్డలకు అవసరమైన మందులు అందజేసి వాహనాల్లో ఇంటివద్ద దించుతారు. మూడేళ్ల కిందట ఏర్పాటు చేసిన ఈ కేంద్రాలు మంచి ఫలితాలను ఇవ్వడంతో మరికొన్ని బర్త్ వెయిటింగ్ రూంలు ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించారు. మరో 11 పీహెచ్‌సీల్లో బర్త్ వెయింటింగ్ రూంల ఏర్పాటుకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఆదిలాబాద్ జిల్లాలోని నార్నూర్, గుడిహత్నూర్, ఇచ్చోడ, ఝరి, గాదిగూడ, భీంపూర్.. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని వాకిండి, రోంపెల్లి, గిన్నేధరి, కౌటాల, బెజ్జూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో బర్త్ వెయింటింగ్ రూంలు ఏర్పాటు చేయనున్నారు. జననీ నిరీక్షణ కేంద్రాల సంఖ్య 15కు చేరనుండడంతో గర్భిణులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోతాయి.

# మొరం క్వారీలుగా మారుతున్న దళిత రైతుల భూములు


ఆదిలాబాద్ : భూమిలేని నిరుపేద దళిత కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన దళితబస్తీ భూములను అభివృద్ధి పనుల పేరిట అడ్డగోలుగా తవ్వేస్తున్నారు. సామాజిక దృక్పథంతో ప్రభుత్వం అమలు చేస్తున్న దళితబస్తీ పథకం ఆదిలోనే అబాసుపాలవుతోంది. వ్యవసాయ ఆధారిత దళిత కుటుంబాలకు మూడు ఎకరాల చొప్పున సాగుభూమిని అందించి వారిని ఆర్థికంగా ఆదుకోవాలన్న ప్రభుత్వ లక్ష్యం పూర్తిగా నీరుగారిపోతోంది. భీంపూర్ మండలంలో చేపడుతున్న పిప్పల్‌కోటి రిజర్వాయర్ పనులకు సమీపంలో ఉన్న దళితబస్తీ భూముల నుంచే యథేచ్ఛగా మొరం మట్టిని తరలిస్తున్నారు. అజిల్లాలో 2014 నుంచి 2022 వరకు 1883 దళిత కుటుంబాల కు రూ.208 కోట్ల 27లక్షల నిధులతో 4718.34 ఎకరాల వ్యవసాయ సాగు భూమిని ప్రభుత్వం అందించింది. ఈ భూముల్లో పంటలను సాగు చేసుకునేందుకు రైతులకు పెట్టుబడి సహాయం కింద రూ.8కోట్ల లక్షా 18వేలు ఉచితంగా అందించింది. దళిత బస్తీ పథకం అమలులో జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉందని అధికారులు గొప్పలు చెప్పుకుంటున్నా.. క్షేత్రస్థాయిలో మాత్రం దానికి భిన్నమైన పరిస్థితులే కనిపిస్తున్నాయి.



ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడి రైతుల్లో అవగాహన కరువవుతోంది. ఎంతో సారవంతమైన నల్లరేగడి భూములను మొరం క్వారీలుగా మారుస్తూ బొందల గడ్డలుగా ఆసరాగా చేసుకుంటున్న బడా కాంట్రాక్టర్లు మధ్యవర్తుల ద్వారా దళితబస్తీ భూములకు భేరం పెడుతూ లీజు ఒప్పందం చేసుకుంటున్నారు.

# నిమ్మగ్రాసం పెంపకమే లక్ష్యం

నారాయణపేట: వరికి ప్రత్యామ్నాయ పంటల సాగు చేపట్టాలని ప్రభుత్వం సంబంధిత శాఖకు సూచించింది. అందులో భాగంగా పంటల సాగులో ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలతోపాటు సుగంధ ద్రవ్యాల పంటల సాగుపై ప్రత్యేక దృష్టి సారించింది. జిల్లా వ్యవసాయశాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో రైతన్నలు జిల్లాలో లాభాదాయకమైన నిమ్మగ్రాసం పంటసాగు చేపట్టేందుకు కృషి చేస్తున్నారు. ప్రత్యామ్నాయ పంటగా నిమ్మగ్రాసం సాగు చేపట్టి ఆర్థికాభివృద్ధి సాధించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. నిమ్మగ్రాసం సాగుకు క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. పంట సాగుకు అర్జీలు పెట్టుకున్న రైతన్నలు తీరా ఆశించిన స్థాయిలో సాగుకు ముందుకు రావడం లేదు. దీంతో జిల్లా రైతులు ప్రత్యామ్నాయ పంటను అంతంతగానే సాగు చేస్తున్నారు. పంటసాగు, ఆదాయంపై విస్తృతమైన అవగాహన కల్పించడం ద్వారా రైతుల్లో చైతన్యం తీసుకు వచ్చేందుకు కృషి చేస్తున్నారు. జిల్లాలో 11 మండలాలు, 280 గ్రామ పంచాయతీలతో పాటు 74 ఆవాసా గ్రామాలున్నాయి. జిల్లా వ్యాప్తంగా మొత్తం 4.56 లక్షల ఎకరాలు ఉండగా సాగు విస్తీర్ణం 4.40 లక్షలుగా లక్షన్నర మంది రైతన్నలు ఉన్నారు. గతంలో పంట సాగుకు నీటి వనరుల్లేక వర్షాధార పంటలపై ఆధారపడేవారు. దీంతో కంది, పెసర, జొన్న తదితర పంటలను రైతన్నలు ఎక్కువగా సాగు చేసేవారు. రాను రాను సాగునీటి వనరులు మెరుగవుతుండటానికి తోడు రాష్ట్ర ప్రభుత్వం రైతన్నలకు పెట్టుబడి సాయం అందిస్తుండటంతో సాగుకు యోగ్యంగా లేని భూములను చదును చేసి పంటలసాగు చేపడుతున్నారు. దీంతో సాగు విస్తీర్ణం బాగా పెరుగుతూ వస్తోంది. ప్రభుత్వం సాగులో యంత్ర పరికరాల వినియోగాన్ని ప్రోత్సహిస్తుండంవల్ల జిల్లాలో వరి సాగు విస్తీర్ణం పెరగడంతో నాలుగేళ్లుగా వరి పంట అమ్ముకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ నేపథ్యంలో వరిసాగు బదులుగా ప్రత్యామ్నాయ పంటల సాగుకృషి చేయాలని ప్రభుత్వం సూచించింది. జిల్లా ఉన్నతాధికారులు జిల్లాలో



నిమ్మగ్రాసం సాగుకు కృషి చేస్తున్నారు. ప్రణాళిక ఘనం.. సాగు అత్యల్పం : జిల్లాలో వెయ్యి ఎకరాల్లో వరికి ప్రత్యామ్నాయంగా నిమ్మగ్రాసం సాగు చేపట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ మేరకు టెండ్రిల్స్ హెర్బల్ సంస్థ సహకారంతో వ్యవసాయ, గ్రామీణాభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో రైతులకు పంట సాగుపై అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకున్నారు. ఏడాది కిందట నిమ్మగ్రాసం సాగుకు 77 మంది రైతులు 112 ఎకరాల్లో సాగు చేసుకునేందుకు అర్జీలు పెట్టుకున్నారు. రైతులు చాలా మంది ఎందుకో పంటసాగుకు మాత్రం ముందుకు రాలేకపోయారు. ప్రస్తుతం మరికల్‌లో మూడు ఎకరాలు, ఇబ్రహ్నీపట్నంలో 5 ఎకరాలు, వెంకటాపూర్ రెండున్నర ఎకరాలు, మాద్వారం ఎకరంన్నర, కన్మనూరులో నాలుగు ఎకరాలు, పస్పుల గ్రామంలో రెండు ఎకరాలు కలిపి కేవలం 16 ఎకరాలు మాత్రమే సాగు చేపట్టారు. ఇటీవల మరికల్ మండలం పల్లెగడ్డలో రూ.10లక్షలతో నిమ్మగ్రాసం యూనిట్ నెలకొల్పేందుకు అధికారులు పనులు ముమ్మరంగా చేపడుతున్నారు. యూనిట్ పనులు పూర్తయితే రైతుల సంఖ్య పెరగడంతోపాటు సాగు ఎకరాలు కూడా గణనీయంగా పెరిగే అవకాశం ఉందని సంబంధిత అధికారులు పేర్కొంటున్నారు.

# ఇరుకు గదులు.. పంకాలు కరవు

గద్వాల:రాజోలి మండలంలో 37 కేంద్రాలుంటే నాలుగింటికి మాత్రమే సొంత భవనాలున్నాయి. 22 ఇరుకైన, గాలి వెలుతురు సక్రమంగా రాని అద్దె భవనాలు, రేకుల గుడిసెల్లో నిర్వహణ సాగుతోంది. ప్రతి మండలంలోనూ ఇలాంటి పరిస్థితులే ఉన్నాయి. దీంతో ఉక్కపోతతో చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం 9 గంటలకు వచ్చిన చిన్నారులు 4 గంటలకు ఇంటికి వెళ్లాల్సి ఉంటుంది. భవనాలు ఇరుగ్గా ఉండటం, సొంత భవనాలున్నా పంకాలు(ఫ్యాన్లు) లేకపోవడంతో భోజనం చేసే సమయం, నిద్రించే సమయంలో గాలి రాక అల్లాడుతున్నారు. జిల్లాలో 60 శాతం అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలు లేక ఇరుకైన అద్దె గృహాల్లో నిర్వహిస్తున్నారు. 120 కేంద్రాలకు సొంత భవనాలున్నా 80కిపైగా కేంద్రాలకు విద్యుత్తు సౌకర్యం లేదు. ప్రస్తుతం జిల్లాలో ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతుండటంతో ఉక్కపోత ఎక్కువైంది. ఫలితంగా కేంద్రాలకు వచ్చే చిన్నారులు, గర్భిణులు, బాలింతలు ఇబ్బంది పడుతున్నారు. రానున్న రోజుల్లో ఉష్ణోగ్రత 42 డిగ్రీల సెల్సియస్‌కుపైగా పెరిగే అవకాశం ఉండటంతో అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని చిన్నారుల తల్లిదండ్రులు కోరుతున్నారు. జిల్లాలో మూడు ప్రాజెక్టుల పరిధిలో అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ సాగుతోంది. చిన్నారులకు పోషకాహారం అందించడంతోపాటు విద్యాబుద్ధులు నేర్పిస్తున్నారు. ఆరోగ్యలక్ష్మీ పథకం పేరుతో గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందజేస్తున్నారు. ఇంత వరకు బాగానే ఉన్నా కేంద్రాలకు సరైన భవనాలు లేకపోవడం సమస్యగా మారింది.



ఏటా పిల్లలు ఉక్కపోతతో ఇబ్బందులు పడుతున్నా మాతా, శిశు సంక్షేమ శాఖ అధికారులు చర్యలు చేపట్టడం లేదు. కేవలం ఒంటిపూట నిర్వహించేందుకు ఉత్తర్వులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారనే విమర్శ ఉంది. సొంత భవనాలున్న వాటికి విద్యుత్తు కనెక్షన్లు ఇచ్చినా దాతల సహకారంతో ఫ్యాన్లు వేయించుకుంటామని కొందరు అంగన్వాడీ టీచర్లు చెబుతున్నారు. ఫ్యాన్లు లేకపోవడంతో మధ్యాహ్న భోజనం వేడిగా ఇస్తుండటంతో ఉక్కపోతతో తినలేకపోతున్నారు. అద్దె భవనాలు కావడంతో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. రానున్న రోజుల్లో ఈ సమస్య మరింత తీవ్రమై కేంద్రాలకు వచ్చే చిన్నారుల సంఖ్య తగ్గే అవకాశం ఉంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

## కలగానే బహిరంగ వ్యాయామశాల

చొప్పదండి: పురపాలక సంఘం పరిధిలో బహిరంగ వ్యాయామ శాల (ఓపెన్ జిమ్) ఏర్పాటుపై నీలినీడలు కమ్ముకున్నాయి. చొప్పదండిలోని ప్రధాన చౌరస్తాలో దీని ఏర్పాటుకు అంకురార్పణ జరిగినా పనుల ప్రారంభానికి అడ్డుగోడలు తొలగడంలేదు. పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిత్యం యువకులు పలు రకాల క్రీడలతోపాటు వ్యాయామాలు చేస్తుంటారు. రూ.15 లక్షలతో రెండు ఓపెన్ జిమ్ పరికరాలు మంజూరయ్యాయి. ఇది తెలిసి యువకులు ఎంతో సంతోషపడ్డారు. కానీ పరికరాలు వచ్చి నెలలు గడుస్తున్నా ఏర్పాటులో మాత్రం ఇబ్బందులు తప్పడంలేదు.

పాఠశాల క్రీడా మైదానంలో ఓపెన్ జిమ్ ఏర్పాటుకు పనులు ప్రారంభించగా పక్కనే ఉన్న ఓ సంఘం నాయకులు మైదానంలో తమకు కొంత స్థలం వస్తుందని నిర్మాణాలు చేయకుండా అడ్డుపడ్డారు. నిర్మాణ పనులు కొంత జరగగా వాటిని ధ్వంసం చేశారు. అప్పటి నుంచి స్థానిక యువత, క్రీడాకారులు వివాదాన్ని పరిష్కరించి నిర్మాణాలు చేపట్టాలని ప్రజాప్రతినిధులు, అధికారులకు పలుమార్లు వినతిపత్రాలు అందజేశారు. అయినా ఎలాంటి ఉపయోగం లేకుండాపోయింది. జిమ్ పరికరాలు పక్కనే ఉన్న పాఠశాల గదిలో పడేయడంతో అవి కాస్తా తుప్పుపట్టే దశకు చేరుకుంటున్నాయి. నిర్మాణ పనులు చేస్తుండగా ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసిన నేరస్థులు ఎవరనేది గుర్తించకపోవడంతో క్రీడాకారులు తీవ్ర నిరాశకు గురవుతున్నారు. క్రీడా మైదానంలో తమకు కొంత స్థలం వస్తుందని ఓ సంఘం నాయకులు పనులు జరగకుండా అడ్డుపడుతున్నారు.

# ఆగని నిర్మాణాలు.. అక్రమ వసూళ్లు..

మంచిర్యాల:నస్పూర్ పురపాలికలోని 42 సర్వే నంబరులోని ప్రభుత్వ భూమిలో అనధికారిక నిర్మాణాలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే పదుల సంఖ్యలో నిర్మాణాలు పూర్తయ్యాయి. పట్టా భూమి పేరుతో ప్రభుత్వ భూమిని రిజిస్టర్ చేసుకుని, 42 సర్వే నంబరులో నిర్మాణాలు చేపడుతున్నారు. కొందరు ఇది ప్రభుత్వ భూమి అని తెలియక కొనుగోలు చేసి మోసపోతున్నారు. కొన్నతర్వాత తలెత్తే ఇబ్బందులు అధిగమించడానికి పెద్దమొత్తంలో అధికారులకు, దళారులకు ముడుపులు చెల్లించాల్సి వస్తోంది. టీఎన్జీఓలకు కేటాయించిన దాదాపు 30 ఎకరాల భూమిపై 2010 నుంచి వివాదం కొనసాగుతోంది. ఇప్పట్లో టీఎన్జీఓ సొసైటీ కింద భూమి పొందిన లబ్ధిదారుల్లో సగం మంది పేర్లు గల్లంతైనట్లు సమాచారం. టీఎన్జీఓలు కానివారు అనేక మంది ఈ ప్రాంతంలో పాట్లు సొంతం చేసుకోగా, మరికొంత మంది ఇప్పటికే నిర్మాణాలు పూర్తి చేసుకున్నారు. జిల్లా పాలనాధికారి కార్యాలయం 42 సర్వే నంబరులోనే ఉండటంతోపాటు, టీఎన్జీఓలకు కేటాయించిన స్థలం కూడా ఇక్కడే ఉండటంతో ఈ ప్రాంతానికి డిమాండ్ ఏర్పడింది. అసైన్డ్ భూములకు రెక్కలు వచ్చాయి. గతంలో తంగేడు చెట్లతో బీడుబారిన భూమి ఒక్కసారిగా చదునైన ప్రాంతంగా మారింది. గతంలో రైతులకు ప్రభుత్వం కేటాయించిన అసైన్డు భూమిని పట్టించుకోనివారు ఇప్పుడు అది తమదని, ఎప్పటి నుంచో తమ ఆధీనంలో ఉందని ముందుకొస్తున్నారు. మీ భూములు ఇక్కడ లేవని కొందరు, మీ వారసులు నిబంధనలకు విరుద్ధంగా ఎప్పుడో అమ్ముకున్నారని మరి కొందరు వాదిస్తున్నారు. నస్పూర్ పురపాలిక ఆవిర్భవించడానికి కొన్ని నెలల ముందు గ్రామ పంచాయతీ పేరిట పెద్ద మొత్తంలో గృహ నిర్మాణాలకు 42 సర్వే నంబరులో అనుమతులు ఇచ్చారు. వాటిని అడ్డుపెట్టుకుని అప్పట్లోనే నిర్మాణాలు కొందరు చేపట్టగా, మరికొందరు ఇప్పుడిప్పుడే పాత అనుమతుల పేరిట ముందుకొస్తున్నారు. ఈ ప్రాంతంలో నిర్మాణం చేపట్టడానికి అనధికారికంగా నిరభ్యంతర పత్రం ఉద్యోగ సంఘం నాయకులు ఇస్తున్నట్లు సమాచారం. దీనికి రూ. లక్ష చొప్పున వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినవస్తున్నాయి. నిర్మాణానికి ఎవరూ అడ్డురాకుండా ఇక్కడ సామ్రాజ్యాధిపతిగా వ్యవహరించే వ్యక్తికి రూ. రెండు నుంచి రూ. రెండున్నర లక్షల చొప్పున కప్పం చెల్లిస్తున్నారు. గృహ నిర్మాణం సదరు వ్యక్తికే అప్పగించాలని ఉద్యోగ సంఘం నేతలు బాహాటంగా సమావేశాలు నిర్వహించి చెప్పడం విశేషం. లేదంటే నిర్మాణాలు జరగవని, అధికారులు అడ్డుకుంటారని ముందుగానే వారు హెచ్చరించడం విశేషం. భవన నిర్మాణానికి చదరపు అడుగుకు ఆయన నిర్ణయించిందే రేటు.. మామూళ్లకు అలవాటు పడిన అధికార యంత్రాంగం ఈ వ్యవహారాన్ని చూసీ చూడనట్లు వ్యవహరిస్తోందనే ఆరోపణలున్నాయి. ఇటీవల 42 సర్వే నంబరులో ఏకంగా 12 బోర్లు వేయడాన్ని గమనించిన స్థానికులు కొందరు తమ భూములను అక్రమించారని ఆరోపిస్తూ



ఆందోళనకు దిగడంతో.. విరుద్ధంగా విక్రయించారని ప్రత్యారోపణలు చేసింది. తెరవెనుక సామ్రాజ్యాధినేత చక్రం తిప్పుతూ బోర్లు వేయడాన్ని అడ్డుకున్న వర్గాన్ని నిలువరించేందుకు మరో వర్గాన్ని ప్రోత్సహిస్తున్నారనే ఆరోపణలున్నాయి. ప్రభుత్వ భవనాలు నిర్మించడానికి జిల్లా కేంద్రంలో భూమి కొరత నెలకొన్న నేపథ్యంలో మంచిర్యాల పట్టణానికి అత్యంత అనువుగా ఉండే 42 సర్వే నంబరులోని విలువైన భూమిని ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకుంటే ప్రభుత్వ వైద్య కళాశాలకు, కేంద్రీయ విద్యాలయానికి, ఇతర కార్యాలయాలకు వినియోగించుకోవడానికి అవకాశముంటుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

Printed And Published By V.Narsingam, On Behalf Of Ch.V. Prabhakar Rao And Printed At Sri Sharadha Offset Printers. H.No.9-14/8/3, Buggaram Village And Mandal, Buggaram Gramapanchayath- 505454, Jagtial District, Telangana State.. Published At 6-6-206,Padma Nagar, Jagtial - 505327, Jagtial District, Telangana State.
Editor : Ch V. Prabhakar Rao, Rni T.C. Teltel 2021/81092 Phone : 9391533339 Email: Prajamantalu@Gmail.Com